


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 14-03-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 159 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పూర్తి అవగాహనతో

## ఎన్నికలు నిర్వర్తించాలి

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన
- ఈవీఎంలు, వివిపేట్లపై శిక్షణ పొందండి
- జిల్లా కలెక్టర్ కె. భాస్కర్



విశాఖపట్నం: సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బృందాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె. భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులతో ఎన్నికల ప్రక్రియ విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి మొదలు పోలింగ్ బూత్ స్థాయి వరకు అన్ని బృందాలు తమకు కేటాయించిన విధులను

తరువాయి 2లో..

### జగన్‌ను అడ్డంపెట్టుకుని

# మోదీ, కేసీఆర్ కుట్రలు



అమరావతి: వైకాపా అక్రమాలను ఈడీ నిర్ధారించినప్పటికీ ప్రధాని మోదీ ఉపేక్షిస్తున్నారని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు ఆరోపించారు. జగన్ కేసులను మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద దర్యాప్తు చేస్తున్న ఈడీ డైరెక్టరు కర్నల్‌సింగ్ 2017 మే 31న సీబీఐ డైరెక్టరు ఆలోక్ వర్మకు రాసిన లేఖ.. జగన్ అక్రమాస్తుల కేసుల్లో సీబీఐ దర్యాప్తునకు సంబంధించిన లోపాలను అందులో ప్రస్తావించడం తదితర అంశాలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. దీంతో మోదీ, కేసీఆర్, జగన్ చేసిన మరో కొత్త కుట్ర బయటపడిందన్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భాజపా, తెరాస చెప్పినట్లు జగన్ వింటున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. జగన్‌ను బానిసగా చేసుకుని మోదీ, కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. దొంగ వ్యాపారాలు, బోగస్ షేర్లు, ఫెమా ఉల్లంఘన, మనీ లాండరింగ్ ఇలా.. జగన్ నేరాలకు అంతేలేదని సీఎం ధ్వజమెత్తారు. చట్టంలో ఎన్ని నేరాలున్నాయో అన్ని నేరాలు చేసిన వ్యక్తి ఆయనంటూ దుయ్యబట్టారు. ఓటు తొలగింపు కోసం అతనే దరఖాస్తు చేసుకుని ఇతరులపై జగన్ ఆరోపణలు చేస్తున్నారన్నారు. అన్ని మోసాలకు గ్రాండ్ మాస్టర్ జగనే అంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు.

**మోసాలకు గ్రాండ్‌మాస్టర్ జగన్**
**జగన్‌కు ఓటేస్తే కేసీఆర్‌కు ఊడిగం చేసినట్టే**
**స్వర్ణాంధ్రను స్కామాంధ్రగా మారుస్తున్నారు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజం**

**జగన్‌కు ఓటేస్తే కేసీఆర్‌కు ఊడిగం చేస్తారు**

జగన్ చేసిన వందల ఎకరాల ఆక్రమణలు కేసీఆర్‌కు కనిపించడం లేదా?

## నల్లధనం వెలికితీత ఏమైంది?

**భాజపాకు తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదు**
**దేశంలో మోదీ, రాహుల్ తప్ప నేతలే లేరా?**
**పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో కేటీఆర్**


హైదరాబాద్: దేశంలో నల్లధనం వెలికితీసి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారని.. ఆ హామీ ఏమైందని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో తెరాస పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. సబ్‌కా సాత్ అంటూ.. తెలంగాణ ప్రజలకు మోదీ హాత్ ఇచ్చారని విమర్శించారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో ఈసారి గులాబీ జెండా ఎగరవేస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని చెప్పి విజయం సాధించామని.. ఇక్కడ కూడా విజయం సాధిస్తామన్నారు. దత్తాత్రేయను మంత్రి పదవి నుంచి అకారణంగా తొలగించారని.. కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం లేకుండా చేశారని మండిపడ్డారు. భాజపాకు తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. దేశంలో మోదీ, రాహుల్ తప్ప ఇంకా నాయకులే లేరా? అని ప్రశ్నించారు. అయితే భోఫోర్స్.. లేదా రఫేల్ కుంభకోణాలు చేయడానికేనా వారిని ఎన్నుకున్నదని నిలదీశారు. దేశంలో మోదీ హవా లేదు.



.రాహుల్‌గాంధీకి ఆదరణ లేదు అని విమర్శించారు. భాజపా, కాంగ్రెస్ కలిసినా.. 273 స్థానాల్లో విజయం సాధించలేవు అని పేర్కొన్నారు.

## మంగళగిరి నుంచి బరిలోకి..
## లోకేశ్ స్థానంపై వీడిన సందిగ్ధం



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పోటీ చేసే స్థానంపై సందిగ్ధత వీడింది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి స్థానం నుంచి ఆయనను బరిలో దించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విస్తృత చర్చల అనంతరం లోకేశ్‌ను ఈ స్థానం నుంచి బరిలో దించాలని పార్టీ అధినేత నిర్ణయించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న లోకేశ్ ఈసారి ప్రత్యక్ష ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. రాజధాని ప్రాంతంగా మంగళగిరి అభివృద్ధి చెందడంతో పాటు ముమ్ముందు సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండాలంటే లోకేశ్ ఇక్కడినుంచే బరిలో దించితే బాగుంటుందని చంద్రబాబు భావించినట్టు తెలుస్తోంది.

తరువాయి 2లో..

## భీమిలి నుంచే గంటా



భీమునిపట్నం: మంత్రి గంటా శ్రీనివాసరావు ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తారో అన్న సందిగ్ధం వీడింది . చివరికి భీమిలి అసెంబ్లీ నియోజక వర్గం నుండే పోటీ చేసేందుకు పార్టీ అదిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది గత కొన్ని రోజులు గా జిల్లా అంతా జరుగుతున్న చర్చకు తెరపడింది. గంటాను అభ్యర్థి గా ప్రకటించగానే గంటా క్యాంపు కార్యాలయం వద్ద బారీగా నాయకులు, కార్యకర్తలు చేరి భారీగా మందు గుండు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేసిన గంటాకు ఈసారి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేసి ఈసారి లక్ష ఓట్లు మెజారిటీతో గంటాను గెలిపిస్తామని తెలిపారు.

తరువాయి 2లో..



# ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై శిక్షణ





పెద్దాపురం : ఈనెల 17వతేదీన మహారాణి కళాశాలలో పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగు అధికారులకు, పెద్దాపురం నియోజకవర్గ సెక్టారు అధికారులు ఎన్నికల పోలింగు ప్రక్రియపై శిక్షణ ఇవ్వాలని పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగు అధికారి, ఆర్డీవో ఎన్ఎస్‌విబి.వసంతరాయుడు తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన సెక్టార్, ఫ్లైయింగు స్క్వాడ్ అధికారులకు పివోలు విధులు ఎన్నికల ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ స్థానిక మహారాణి కళాశాలలో ఈ నెల 17వతేదీన సార్వత్రిక ఎన్నికల పివోలు సహాయ పోలింగు అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవిఎంలు, వివిఫ్యాట్‌లపై మాస్టార్ ట్రైనీలు హాజరై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఓటరు లిస్టులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంటుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా ఎన్నికల అధికారులు విధులు నిర్వర్తించాలని ఆర్డీవో కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట తహశీల్దార్లు, కె.గోపాలకృష్ణ, నరసింహారావు, సెక్టార్,ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించి కేటాయించిన సిబ్బంది సమయ పాలన పాటించి విధులు నిర్వహించాలని పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగు అధికారి, ఆర్డీవో ఎన్ఎస్‌వి.బి.వసంతరాయుడు ఆదేశించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ రెవెన్యూకు సంబంధించిన సిబ్బందితో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన పనులు నిర్వహించడానికి సిబ్బందిని టీములు వారీగా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి టీముకు ఒక సీనియర్ ఉద్యోగిని కేటాయించడం జరిగిందని అన్నారు. ఈనెల 17వతేదీన మహారాణి కళాశాలలో పివోలకు, ఏపిఓలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్లకోట తహశీల్దార్లు, కె.గోపాలకృష్ణ, నరసింహారావు, ఏఓ నాంచారయ్య, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, రామకుమార్, విధులు కేటాయించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సాలూరు కోటికి
## స్వరచక్రవర్తి పురస్కార ప్రదానం



విజయనగరం : సంగీతం సప్తస్వర శోభితమని ప్రముఖ సినీ సంగీత దర్శకులు సాలూరు కోటేశ్వరరావు (కోటి) అన్నారు. ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారతీయ సినీ సంగీతంలో సాలూరు కుటుంబీకుల స్థానం ప్రత్యేకమైనదని, సాలూరు రాజేశ్వరరావు తనయునిగా, చక్రవర్తి శిష్యునిగా తన జన్మ సార్ధకమైందని, తన జీవితం సంగీతానికే అంకితమని అన్నారు. చక్రవర్తి వద్ద 8 సంవత్సరాలు పనిచేసి 300 సినిమాలకు పనిచేసారని, రాజ్-కోటి అనే బ్యానర్‌పై 200 సినిమాలకు సంగీతాన్ని, విడిగా తాను ఒక్కరే 275 సినిమాలకు సంగీతాన్ని సమకూర్చానని అన్నారు.

ఎస్‌పి కోదండపాణి కుమారుడు ఈశ్వర్, ఎ ఆర్ రెహమాన్, మణిశర్మ, హారిస్ జైరాజ్, ఎస్ ఎస్ తమన్ వంటి ఎందరో తన వద్ద పనిచేసారని అన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవ స్థాపకులు సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్య క్షులు పిన్నింటి సూర్యనారాయణలతో కలసి గురాన అయ్యలు, పువ్వల శ్రీనివాస్, పెనుమజ్జి విజయలక్ష్మీ, గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావులు సాలూరు కోటికి " స్వర చక్రవర్తి " పురస్కారాన్ని ప్రదానం గావించారు. కార్యక్రమంలో తొలుత జరిగిన సినీ సంగీత విభావరిలో శంబర జోగారావు, సుధావాణిలు తమ గాత్రంతో అలరించారు. ఈ కార్యక్రమంలో భీశెట్టి బాబ్జీ, బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, గ్రంధి విష్ణుమూర్తి, డి వి గంగరాజు, ఎం సుభద్రాదేవి, ఎన్ ఆర్ ఐ ఆసుపత్రి డైరక్టర్ డి రమేష్ కుమార్, డిమ్స్ రాజు, వెలమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 13 నుండి 21 వరకు
## ముత్యాలమ్మతల్లి పండుగ మహోత్సవం



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయితీ ఇలవేల్పు శ్రీముత్యాలమ్మతల్లి అమ్మవారి పండుగ మహోత్సవం ఎప్పుడొస్తుందా అని జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలంతా కళ్లల్లో ఒత్తులు వేసుకుని నిరీక్షిస్తుంటారు. ఆ చల్లని తల్లి భక్తులు అడిగిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అంతకాపల్లి గ్రామ పంచాయితీ ఆరాధ్యదైవమైన అమ్మవారి పండుగ మహోత్సవం ఈనెల 13 నుండి 21 వరకు తొమ్మిది రోజుల పాటు జరుగునని గ్రామ పంచాయితీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు బుధవారం విలేకర్లకు తెలిపారు.ఈ నెల 14న గురువారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రారంభిస్తారు. 15న శుక్రవారం అమ్మవారి గరగ ఉత్సవంలో ప్రారంభించి ప్రతి రోజు గరగలు, ఘటాలతో పలు వీధుల్లో ఉత్సవం నిర్వహిస్తారు. మార్చి 20వ తేదీ బుధవారం తొలివేల్పు ఉత్సవం 21 వతేదీ గురువారం అణుపు మహోత్సవం నిర్వహిస్తారని తెలియజేసారు. ఈ ఉత్సవాల్లో 9 రోజులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలుస్వీకరించ వలసినదిగా ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు.

### సత్యసాయి కళాశాలలో
## ఆఫ్ కేంపస్ ఇంటర్వ్యూలు

రావులపాలెం : ఐసిఐసిఐ బ్యాంక్, టివిఎస్ ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్ఎన్‌రాజు డిగ్రీ కళాశాలలో డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఆఫ్ కేంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కేంపస్ డ్రైవ్‌లో 68 మంది విద్యార్థులు పాల్గొనగా 17 మంది విద్యార్థులు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎస్ఎన్ రాజు, ఏఓ గోపి, విద్యార్థులు తదితరులు పాల్గొనగా పలువురు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కాలువల్లో పూడిక తీత

విజయనగరం : పారిశుద్ధ్యం మెరుగుదలలో భాగంగా రెండు నెలల స్పెషల్ డ్రైవ్‌లో పట్టణంలో కాలువల్లో పూడికతీత, స్ప్రెయింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ తెలియజేశారు. బుధవారం కాలువల్లో పూడికతీత కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్ ఎస్.ఎస్.వర్మ దగ్గరుండి ఆ పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో చిన్నపాటి వర్షం వచ్చినా మురుగునీరు రోడ్లమీదకి వస్తుందన్నారు. మురుగునీటి కాలువల్లో పూడికలని తొలగిస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందన్నారు. పట్టణంలోని 40 వార్డుల్లో ప్రతీరోజు కొన్ని ప్రాంతాలను గుర్తించి పూడికతీత పనులను చేపడతామన్నారు. రెండు నెలలు పాటు నిరంతరంగా ఈ ప్రక్రియను చేపడతామన్నారు. మురుకు కాలువల్లో తీసిన పూడిక, చెత్తను వెంటనే తరలించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలందరూ కాలువల్లో చెత్తా, చెదారాలు వేయకుండా పురపాలక వాహనాలకు తడి, పొడి చెత్తలను వేరుచేసి అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

### ఘనంగా
## లూర్ధుమాత యాత్ర మహోత్సవం

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో స్థానిక రోమన్ కేథలిక్ చర్చి ఆవరణలోని లూర్ధుమాత ఆలయంలో లూర్ధుమాత యాత్ర మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ప్రార్ధనలు చర్చి ఫాదర్ లూకోస్ కాలిక్వట్, అశోక్‌ల నేతృత్వంలో జరిగాయి. బుధవారం ఉదయం నుండి చర్చిలో వాక్య పరిచర్య, స్వస్థతా ప్రార్ధనలు, ప్రత్యేక ఆశీర్వాదాలు జరిగాయి.

విశాఖ అగ్రపీఠాధిపతి ఫాదర్ డాకర్టుం ప్రకాష్ మల్లవరపు అంటోని విన్సంట్ ఇతర గురువులచే సమిష్టి దివ్య పూజాబలి నిర్వహించారు. అనంతరం తేరుపై పుష్పాభిషేకం కార్యక్రమం ఘనంగా జరిగింది. అలాగే రాత్రి 7.30కు లూర్ధుమాత తేరుతో పుర ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై లూర్ధుమాతను ప్రతిష్ఠించి ప్రార్ధనలు చేశారు. అఆగే క్రైస్తవ నామాలతో పురవీధుల్లో ఊరేగించారు.

అనంతరం పుదు చ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి ఉదయలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు.

అధిక సంఖ్యలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొనడంతో చర్చి ప్రాంగణం కిటకిటలాడింది.

ఈ లూర్ధుమాత వేడుకలకు జిల్లా నలు మూలల నుండి వందమంది క్రైస్తవ సోదరులు యానాం వచ్చి లూర్ధుమాత ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రార్ధనలు నిర్వహించారు.

## సరిహద్దులో నిఘా.. : రెండు జిల్లాల సమన్వయ సమావేశం

విజయనగరం : ఎన్నికల నిర్వహణలో సరిహద్దు గా ఉన్న శ్రీకాకుళం ఎన్నికల అధికారులు పూర్తి సహాయసహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఎం.హరిజవహర్‌లాల్ కోరారు. బుధవారం కలక్టరేట్‌లో జరిగిన అంతర్ జిల్లాల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రెండు సబ్ డివిజన్లు 34 మండలాలు, 920 పంచాయితీలు ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. శ్రీకాకుళం జిల్లాకు విజయనగరం జిల్లాలోని 11 మండలాలు పరిహద్దులుగా ఉన్నాయని అందుచేత రెండు జిల్లాల్లో ఎన్నికల అధికారులు ససమన్వయంగా పనిచేయాలి కోరారు. పోలీస్ బందోబస్తు పటిష్టంగా చేశామని, ఎక్సయిజు అధికారులు అక్రమ మద్యం నియంత్రిచాలని తెలిపారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుంఅ చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం, సారా సరిహద్దుల నుండి వాహనాల ద్వారా రవాణా జరిగే అవకాశం ఉన్నందున వాటిని నియంత్రించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ చాలా ప్రధానమైందని వివరించారు. శ్రీకాకుళం జిల్లా జాయంట్ కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి 7 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని అక్రమ మద్య నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీకాకుళ జిల్లా నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ పలిష్టమైన బందోబస్తీ ఏర్పాటుచేశామని, సమస్యాత్మక కేంద్రాలు గుర్తించామని తెలిపారు. వాటిపై నిఘా ఉంచామన్నారు. శ్రీకాకుళం ఎస్పీ ఎ.వెంకటరత్నం మాట్లాడుతూ విజయనగరం పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఒరిస్సా రాష్ట్రం పోలీసులతో సమావేశాలు ఏర్పాటుచేశామని తెలిపారు.

ఈ సమావేశంలో ఐటిడిఏ పి.ఓ డా.లక్ష్మీశ, సబ్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, జె.సి-2 జె.సీతారామారావు, డిఆర్ఓ జె.వెంకటరావు, రవాణశాఖ ఉప కమీషనర్ బి.కృష్ణవేణి, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శంబూప్రసాద్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పూర్తి అవగాహనతో ఎన్నికలు నిర్వర్తించాలి

జాగ్రత్తగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నియమావళికనుగుణంగా ఎన్నికల కోడ్‌ను అతిక్రమించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఈవీఎంలు, వివిపేట్స్ ఏ విధంగా ఉపయోగించాలి అన్న దానిపై పూర్తి శిక్షణ పొందాలన్నారు. ప్రతీ చిన్న అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. ఓటర్ల లిస్టులో పేర్ల పరిశీలన, ఏజెంట్ల నియామకం, పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వినియోగించుకునే విధంగా వృద్ధులు, దివ్యాంగులకు ర్యాంపుల సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సి.విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఈవీఎంల పంపిణీ కేంద్రాలను, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. నోడల్ అధికారులందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ సమయం తక్కువగా ఉన్నందున అధికారులు ఎన్నికల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలక్టర్ దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను అడ్డంపెట్టుకుని మోదీ, కేసీఆర్ కుట్రలు

అని చంద్రబాబు ప్రశ్నించారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌ను స్కామాంధ్రగా చేయాలని జగన్, మోదీ చూస్తున్నారన్నారు. కాపలాదారుగా చెప్పుకునే మోదీ.. అవినీతిపరులకు కాపలా కాస్తున్నారని మండిపడ్డారు. మా పార్టీ డేటా దొంగిలించి మమ్మల్నే బెదిరిస్తారా? అంటూ దుయ్యబట్టారు. ఏపీ ప్రయోజనాలకు కేసీఆర్ అడ్డుపడుతున్నారని.. రాష్ట్ర ప్రజల ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని ఆయన ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. తెరాస ప్రభుత్వం ఏపీలో ప్రచారం చేస్తోందని.. జగన్‌కు ఓటేస్తే కేసీఆర్‌కు ఆయన ఊడిగం చేస్తారని విమర్శించారు. సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెదేపాలో చేరితే తప్పేంటని చంద్రబాబు ప్రశ్నించారు. ఆనాడు సీబీఐ జేడీగా జగన్ కేసులను ఆయన దర్యాప్తు చేశారని.. ఉద్యోగానికి రాజీనామా చేసి ఇప్పుడు ఒక పార్టీలో చేరితే తప్పేంటన్నారు.

## మంగళగిరి నుంచి బరిలోకి..
## లోకేశ్ స్థానంపై వీడిన సందిగ్ధం

తొలుత కుప్పం, భీమిలి, విశాఖ ఉత్తరం, పెదకూరపాడు వంటి నియోజకవర్గాల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ ఆఖరుకు మంగళగిరిని ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో లోకేశ్ స్థానిక నేతలతో సమావేశం నిర్వహించి ఎన్నికల క్షేత్రంలోకి వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి వైకాపా అభ్యర్థి ఆళ్ల రామకృష్ణారెడ్డి చేతిలో కేవలం 12 ఓట్ల తేడాతో తెదేపా అభ్యర్థి ఓటమిపాలయ్యారు.

మరోవైపు, ఎన్నికల పోలింగ్‌కు గడువు సమీపిస్తున్నవేళ అభ్యర్థుల జాబితాపై తెదేపా తీవ్ర కసరత్తు చేస్తోంది. ఎక్కడి నుంచి ఎవరిని బరిలో దింపాలనే అంశంపై ఆచితూచి వ్యవహరిస్తోంది. తెదేపా ఇప్పటికే అభ్యర్థుల జాబితాను సిద్ధంచేసినప్పటికీ.. పెండింగ్ స్థానాలపై సీఎం చంద్రబాబు రెండు రోజులుగా తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని సీట్లపై ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి మంత్రి శిద్ధా రాఘవరావును బరిలో దించుతున్నట్టు సమాచారం. అలాగే, శిద్ధా ప్రాతినిధ్యం వహిస్తున్న దర్శి స్థానాన్ని ఇటీవల తెదేపాలో చేరిన ఉగ్ర నర్సింహారెడ్డికి చంద్రబాబు కేటాయించారు.

## భీమిలి నుంచే గంటా

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన.లీలావతి, అర్గ నైజింగ్ సెక్రెటరీ వి సరోజని, తగరపువలస డివిజన్ అధ్యక్షులు కొప్పల.రమేష్, జీ.నరేంద్ర కుమార్, చిలకా నరశింగరావు, రవ్వ,వెంకటరావు,కొప్పల.కృష్ణ, కాసరపు.నాగరాజు, గిడుతూరి.శ్రీనివాసరావు, మారోజు సంజీవ్ కుమార్, కంచిర్ల కామేష్, గూడపు.రాజు,పోతురాజు,రాజగిరి.రమణ, కృష్ణారావు మాష్టర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం
### ప్రధాని దేశ ప్రజలను మోసం చేస్తున్నారు
### స్టెల్లా మేరీ కళాశాలలో విద్యార్థినులతో రాహుల్



చెన్నై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. తమిళనాడు రాజధాని చెన్నైలో పర్యటిస్తున్న ఆయన.. స్టెల్లా మేరీ కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడారు. ప్రధాని మోదీతో మాట్లాడి, ఆయనను ప్రశ్నించే అవకాశం మీలో ఎంతమందికి వచ్చింది? విద్యా రంగం గురించి ఆయన ప్రణాళికలు ఎలా ఉన్నాయన్న విషయాన్ని మీలో ఎవరైనా అడిగారా? అలాగే, ఇతర విషయాల గురించి ఆయనను ప్రశ్నించే అవకాశం మీలో ఎవరికైనా వచ్చిందా? 3,000 మంది మహిళల మధ్య ఇలా నాలా నిలబడి మోదీ మాట్లాడుతుండగా మీరు ఎప్పుడైనా చూశారా? ఎవరి ప్రశ్నకైనా సమాధానం చెప్పడానికి ఆయన నాలా ఎప్పుడైనా ముందుకువచ్చారా? అని ప్రశ్నించారు.

దేశంలో ఓ రకమైన భావజాలం ప్రచారం చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ దీనికి ప్రతినిధులుగా ఉన్నారు. వారి భావజాలాన్నే దేశం మొత్తం పాటించాలని అనుకుంటున్నారు. మరోవైపు మరో మంచి భావజాలం ఉంది. ఈ భావజాలం దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని చెబుతోంది. దీనిపై ఆ మొదటి రకం భావజాలం ఆదిపత్యం చెలాయించకుండా చూడాలి. దేశంలో భయానక వాతావరణం ఉండకూడదు. దేశ ఆర్థికాభివృద్ధి విషయంలో భయం ఉండకూడదు. ఈ అంశాలు దేశ ప్రజలు ఎలా ఉన్నారన్న విషయాలను తెలుపుతాయి అని రాహుల్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ దేశ ప్రజల పరిస్థితులను మార్చుతుంది. ప్రజలంతా సంతోషంగా, సాధికారతతో జీవించేలా చేస్తుంది. నా తల్లి నాకు ప్రేమ, మానవత్వాలను నేర్పింది. చట్టం ప్రతి ఒక్కరికీ వర్తించాలి. అది వాద్రా అయినా సరే.. ప్రధాని అయినా సరే. అంతేగానీ, ఎవరిపై ప్రయోగిస్తే వారిపై కాదు. రఫేల్ ఒప్పందాన్ని ప్రధాని మోదీ.. విమానాల తయారీలో ఎటువంటి అనుభవం లేని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దీనిపై మోదీ మౌనం వహిస్తున్నారు అని రాహుల్ గాంధీ ఆరోపించారు. పెద్దనోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక రంగానికి నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.

## ఢిల్లీలో ఖలిస్థాన్ ఉగ్రవాది అరెస్ట్..

న్యూఢిల్లీ: ఖలిస్థాన్ కమాండో ఫోర్స్ ఉగ్ర సంస్థకు చెందిన గుర్‌సేవక్ బాబ్లా (53)ను ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయంపై బుధవారం పోలీసులు ప్రకటన చేశారు.

ఇన్నాళ్లు అతడు పరారీలో ఉన్నాడు. 50కి పైగా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన కేసుల్లో గుర్‌సేవక్ బాబ్లా భాగస్వామిగా ఉన్నాడు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కొంతమంది పోలీసులు, వారి ఇన్ఫార్మర్లను హత్య చేసిన కేసుల్లో, బ్యాంకులు, పోలీస్ స్టేషన్‌లపై దాడులు చేసి చోరీలు చేసిన కేసుల్లోనూ అతడు ఉన్నాడు అని పోలీసు అధికారులు మీడియాకు తెలిపారు. అప్పట్లో భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్‌లో హతమైన జర్నైల్ సింగ్ భింద్రేవాలాతో గుర్‌సేవక్ బాబ్లాకు సంబంధాలు ఉన్నాయి.

ఖలిస్థాన్ కమాండో ఫోర్స్ చీఫ్ పరంజీత్ సింగ్ పంజ్‌వాడ్ సూచనలతో అతడు తమ ఉగ్ర సంస్థను మళ్లీ పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుపుతున్నాడని పోలీసులు తెలిపారు. భారత్‌లోని పలు జైళ్లలో ఉన్న కొందరు ఉగ్రవాదులతో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నాలు జరుపుతున్నాడని చెప్పారు. అలాగే, పాకిస్థాన్ ఆధారిత ఖలిస్థాన్ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నాడని తెలిపారు. అతడు గతంలో రెండు సార్లు ఢిల్లీ, రాజస్థాన్ పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకుని పారిపోయాడని చెప్పారు. మంగళవారం రాత్రి అతడు ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్ (ఐఎస్‌బీటీ) వద్దకు వస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, అతడు అక్కడికి రాగానే ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారని పోలీసు అధికారులు వెల్లడించారు.

# ఓటు నమోదుకు 15వరకు గడువు

## ఆర్డీవో గోవిందరావు

నర్సీపట్నం: ఓటు నమోదుకు ఈ నెల 15వ తేదీ వరకు గడువు ఉందని నర్సీపట్నం ఆర్డీవో రోణంకి గోవిందరావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఓటు లేని వారందరూ నమోదు చేసుకునేందుకు కేవలం మూడు రోజుల మాత్రమే సమయం ఉందన్నారు.

ప్రస్తుతం జాబితాలో మార్పులు చేర్పులతో పాటు ఒకరికే రెండు, మూడు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండటం, సరైన వివరాలు లేకపోవడంతో తొలగించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతీ ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో సరి చూసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ఓటు లేదని బాధపడటం కంటే ముందే జాబితాను పరిశీలన చేసుకోవాలన్నారు.

లేకపోతే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



రావికమతం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి కోరారు. మంగళవారం రాత్రి కొత్తకోట సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాల్లో నాయకులు నియమావళికి లోబడే కార్యక్రమాలు చేసుకోవాలన్నారు. సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అన్నారు. ప్రచార వాహనాలకు ఆర్డీవో స్థాయి అధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. బ్యానర్లు, కటౌట్లులు పూర్తిగా తొలగించాలన్నారు. ఓటర్లకు తాయిలాలు, మద్యం, నగదు పంచరాదని, అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తొలేళ్ల మహొత్సవం



డాబా గార్డెన్స్: 29వ వార్డులోని, కెప్టెన్ రామారావు జంక్షన్ ధరి అల్లిపురంలో వెలసియున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 19వ జాతర పరస మహోత్సవంను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ ప్రధాన కార్యదర్శి బొడ్డు పోలా రావు ప్రధాన కోశాధికారి, వాసుపల్లి నారాయణరావు, ఆలయ ఉపాధ్యక్షురాలు కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్ట్ తెలుగుదేశం పార్టీ విశాఖ అర్బన్ మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గనగళ్ల సత్యవతి పేర్కొన్నారు. బుధవారం రేణుక ఎల్లమ్మ తొలేళ్ల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులను సమకూర్చామన్నారు. నేడు అనుపు సందర్భంగా దీప, ధూప, నైవేద్యాలతో పూల అలంకరణ, అమ్మవారికి కుంకుమార్చనలు జరుగుతాయని, సాంస్కృతిక కార్యక్రమములు గొప్ప భజన, ఆర్కెస్ట్రాలు, నేల వేషాలు, తప్పెటగుళ్ళు, పులి వేషాలు, మిరుమిట్లు గొలిపే లైటింగ్ తదితరాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. భారీ అన్నదాన కార్యక్రమం.. అనగా సుమారు 5వేల మందికి నిర్వహిస్తామన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పేరు ప్రతిష్టలు నలుదిశలా వ్యాపించి ఉందని ఆలయ ప్రతినిధులు వెంకట అప్పలనాయుడు, కర్రీ రాము, సుబ్బారావు, నీలకంఠం, బర్రి అప్పలరాజు, వాసుపల్లి నరసింగ రావు, ఎనపర్తి సుబ్బారావు, పంపన గణేష్, బొడ్డు అప్పారావు, బొడ్డు కనకరాజు తదితరులు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు పీలా వెంకట అప్పలనాయుడు, రాజేంద్ర, కర్రీ నీలకంఠం, లక్ష్మీ నారాయణ దంపతులు, ఎస్వీ సత్యనారాయణ, అల్లిపిల్లి అప్పారావు, అల్లిపిల్లి జగ్గారావు, నామగిరి శివకుమార్, బుకిరీ, యల్లజి తదితరులు ధన సహాయాన్ని అందించారన్నారు. ఉత్సవాలకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# జగన్ ప్రచారం విజయవంతం కావాలి

## విశాఖ శారదాపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ గండి జ్యోతి



పెందుర్తి: వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి బస్సు ప్రచార యాత్ర దిగ్వి జయంగా జరగాలని కోరుకుంటూ వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా పార్ల మెంటు జనరల్ సెక్రటరీ గండి జ్యోతి విశాఖలోని పెందుర్తి శారదా పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. బీసీ నాయకులతో బుధవారం ఉదయం శారదా పీఠంలోకి వెళ్లిన ఆమె తొలుత అక్కడ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని, పీఠంలోని వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల కష్టాలు తీర్చేలా రాజన్న రాజ్యం రావాలనేదే తమ అభిమతమని అన్నారు.

ఈ ప్రచార యాత్రలో తమ అధినేత వైఎస్ జగన్‌కి ఆ దేవదేవుడు సరస్వతీమాత, మహాగణపతి మంచి ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షతో శారదాపీఠంలో ప్రత్యేక పూజలు చేసినట్టు ఆమె తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ఏపీకి సీఎం అయితే నిరుపేదల కష్టాలు తీరుతాయని, తద్వారా దివంగత మహానేత వైఎస్సార్ కలలు గన్న రాజ్యం జగనన్నతో వస్తుందని అన్నారు. నవరత్నాల పథకాలు నిరుపేదలకు ఎంతో మేలు చేస్తాయని ఇప్పటికే ప్రజలు నమ్మారని అదే నమ్మకంతో వైఎస్సార్సీపీని ప్రజలు ఆదరిస్తారనే పూర్తి నమ్మకం వుందని అన్నారు. అంతేకాకుండా ఆయన బస్సు ప్రచార యాత్ర ప్రారంభమైన దగ్గర నుంచి పూర్తయ్యేంత వరకూ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆయన ఆరోగ్యం కోసం కొనసాగిస్తామని ఆమె వివరించారు. విశాఖ జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ గండి జ్యోతి. కార్యక్రమంలో పెందుర్తి వైఎస్సార్సీపీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ విజయానికి అందరూ కృషి చేయాలి



నర్సీపట్నం: వచ్చే నెల 11న జరగనున్న ఎన్నికల్లో టీడీపీ మళ్లీ విజయానికి అందరు కృషి చేయాలని నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. బుధవారం ధర్మసాగరం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల రోజులు అత్యంత కీలకమన్నారు. గ్రామాల్లో చురుగ్గా వ్యవహరించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. చంద్రబాబు పరిపాలన ఈ రాష్టానికి ఎంతో అవసరమన్నారు. మళ్లీ చంద్రబాబునాయుడు అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో పరిపాలన కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17న గౌరీపరమేశ్వరుల ఉత్సవం

రోలుగుంట: మండలంలో శరభవరం శివారు రాజన్నపేటలో ఈ నెల 17 నుంచి శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవమూర్తులను సిద్ధం చేశారు. ఈ ఉత్సవానికి ముందు రోజైన 16వ తేదీన భారీ అన్నసమారాధన నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ పడాలమ్మ, పడాల్ మాస్టారు తెలిపారు. 17న ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగించి ఉత్సవ స్థలంలో కొలువుంచుతామని, రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

### 17న వెంకన్న కల్యాణం

స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ ఏడాది ఈ ఉత్సవాలను స్థానిక కుటుంబీకులు ముత్యాలవారు వంశ పారంపర్యంగా నిర్వహిస్తున్నారు.

# ఎన్నికల నియమావళిని అనుసరించి నడుచుకోవాలి

కొయ్యూరు: ఎన్నికల నియామవళి అనుసరించి నడుచుకోవాలని కొయ్యూరు ఎంపిడిఒ ఎస్‌కె.రహమాన్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, జెండాలు, బ్యానర్లను తొలగించే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎంపిడిఒ 33 పంచాయతీల్లో ఎన్నికల నిబంధనలు అమలు తీరుపై పరిశీలన జరిపి పలు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన జెండా దిమ్మలకు తెల్లరంగు వేయించడంతో పాటు జెండాలు తొలగించే చర్యలను ఆయా పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఎంపిడిఒ చేపట్టారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

నాతవరం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామస్థులు సహకరించాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ కోరారు. బుధవారం పి.జగ్గంపేట పంచాయతీ శివారు డి.అగ్రహారం గ్రామంలో ఎంపిడిఒ రోజారాణితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వచ్చే నెలలో నిర్వహించే ఎన్నికల్లో వివాదాలు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ఎంపిడిఒ రోజారాణి మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఓటరు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

యలమంచిలి రూరల్: ఓటర్లు తమ జాబితాలో పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు తమ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు యలమంచిలి తహశీల్దార్ సూర్యలక్ష్మి సమావేశంలో తెలిపారు. ఇటీవల ఓట్లు గల్లంతయ్యాన్న వదంతులు వస్తున్న నేపథ్యంలో అనేక మంది తమ ఓటుపై సందిగ్ధత నెలకొన్న తరుణంలో వారి సందేహాలను నివృత్తి చేసేందుకు రెవెన్యూ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు.

ఓటర్లు తమ ఓటు జాబితాలో పరిశీలన చేసుకోవచ్చునన్నారు.

# ఎస్.ఎమ్.ఇ.ల పర్యవేక్షణకు గీతం అంతర్జాతీయ ప్రాజెక్టు



సాగర్‌నగర్: చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్.ఎమ్.ఇ) సుస్థిర ప్రగతికి దోహద పడేలా మార్గదర్శకం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, యు.కె.కు చెందిన ఆస్టన్ బిజినెస్ స్కూల్, జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా అంతర్జాతీయ ప్రాజెక్టును నిర్వహించానున్నాయి. దీనికి గాను యు.కె ప్రభుత్వ న్యూటన్ ఫండ్ తరుపున అంతర్జాతీయంగా పని చేస్తున్న రాయల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్ రూ.47 లక్షల రూపాయల నిధులను కేటాయించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా భారత్, యు.కె.లోని 12 చిన్న మద్యతరహ పరిశ్రమలు, గీతం సహ మూడు విశ్వవిద్యాలయాలు పాలుపంచుకోనున్నాయి. గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్ నేషనల్ బిజినెస్ ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ నేతృత్వంలో ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ, ప్రొఫెసర్ ప్రశాంత్‌డే, ప్రొఫెసర్ సాధన్ కుమార్ ఘోష్, ప్రొఫెసర్ రాజాపిపప్పు ప్రాజెక్టును నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్ నేషనల్ బిజినెస్ డైరక్టర్ ప్రొఫెసర్ గౌతమ్‌రావు ప్రాజెక్టు విజయవంతం కావాలని, చిన్న మధ్యతరహా పరిశ్రమలు ప్రగతి సాధించేలా దిశ నిర్ధేశం చేయాలన్న అకాంక్షను వ్యక్తం చేశారు.

# చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి



కంచరపాలెం: ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 ఆధ్వర్యంలో నిర్వహించిన "పోషన్ అభియాన్" పోషణ సంబరాల్లో బాగంగా జీవీఎంసీ 35 వ వార్డు పరిధి జయప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంధ్రంలో జేపి .నగర్, తిక్కవానిపాలెం, మంచు కొండ తోట, ఇంద్రనగర్ -1 అంగన్వాడీ కార్య కర్తలు బుదవారం ఉదయం డ్వాక్ర మహిళలకు, చిన్నారుల తల్లి దండ్రులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు . ఈమేరకు పోషకాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిదంగా బాలికలు వ్యక్తి గత శుభ్రత తీసుకొవాలని . అలాగే తల్లి దండ్రులు తమ పిల్లలతో స్నేహ బావంతో మెలుగుతూ ఎప్పటి కప్పుడు వారి సమస్యలు తెలుసుకుంటు సమస్య పరిష్కార దిశగా ద ృష్టి సారించాలని సూచించారు . అదేవిదంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు , చిన్నారులకు అందిస్తున్న బాల సంజీవిని , పాలు , గుడ్లు కేంద్రంలో అందిస్తున్న ఆహార పదార్ధలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

కార్యక్రమాన్ని ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సూపర్ వైజర్ రాజేశ్వరీ పర్యవేక్షించారు . కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలును, డ్వాక్రా మహిళలు, పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు .

# ఎవరు వచ్చినా ఫర్వాలేదు

# జనం మన వెనుక ఉన్నారు

## జనసేన సీతారాం



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో పోటీ చేయడానికి ఏ పార్టీ నుంచి ఎవరు వచ్చినా జనసైనికులు భయపడనవసరం లేదని, ఎందుకంటే జనం జనసేన పార్టీ వెనుక ఉన్నారని ఆ పార్టీ నాయకులు కొణతాల సీతారాం స్పష్టం చేశారు. మండలంలోని సంపతిపురం దగ్గర ఉన్న ఎస్ఆర్బీ కెమికల్స్ ఆవరణలో బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీని బలోపేతం చేయాల్సిన వారే విచ్ఛిన్నం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం దురదృష్ట కరమన్నారు. గతంలో ఇక్కడ పోటీ చేసి గెలిచిన నాయకులు ప్రజలకు ఎంత వరకు న్యాయం చేశారో అందరికీ తెలుసన్నారు. తనను అనేక రకాలుగా అకారణంగా ఇబ్బంది పెట్టడానికి కొందరు ఇతర పార్టీల నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ నిజం నిప్పు వంటిది గనుక తాను భయపడే ప్రసక్తి లేదన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన తర్వాత కేవలం ఆయన మీద అభిమానంతో పార్టీలో చేరానని, ఈ రోజు కూడా పవన్ కళ్యాణ్ అనకాపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే అతనిని అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత తనదని వాగ్దానం చేశారు. అనకాపల్లి రాజకీయాల్లో ఈ ఎన్నికలు చారిత్రాత్మక విజయం చవిచూడడం ఖాయమని చెప్పారు. అయితే ఆ విజయం జనసేనకే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కూడా ఎలాంటి అధైర్యం చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఇకపోతే రాజమండ్రి సభను విజయవంతం చేసేందుకు క ృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, ఉత్తాడ రామరాజు, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, పండు గోవింద్, శ్యామ్ లాల్, రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను .ఐనాల నాయుడు , జ్యోతుల గణేష్, శ్యామ్ లాల్, గోపి,వాకాడ మదన్, కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, ఎస్.జి.ఎఫ్.గోపీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొణతాల ఆత్మీయ సమావేశం

అనకాపల్లి : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గురువారం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. రావుగోపాలరావు కళాక్షేత్రంలో మద్యాహ్నం 3 గంటలకు ఈసమావేశం జరుగుతుందని ఆహ్వాన కమిటీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. జిల్లాలో ఉన్న ఆయన అనుచరులందరినీ ఈ సమావేశానికి ఆహ్వానించారు. తెలుగుదేశంపార్టీలో చేరేందుకు ఈసందర్భంగా ప్రకటించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే అనుచరులతో మంతనాలు పూర్తిచేసిన కొణతాల ఈసమావేశం ద్వారా తాను తెలుగుదేశంపార్టీలోకి ఎందుకు చేరాల్సివచ్చిందో వివరించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇందుకు తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయి. ఆయన సోదరుడు కొణతాల రఘునాధ్, పెద్ద ఎత్తున జనసమీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేసారు. పలుచోట్ల సభలు సమావేశాలు ఏర్పాటు చేసి, సమీకరణ చేపడుతున్నారు. ముందుగా గవరపాలెంలో ఉన్న కొణతాల నివాసం నుండి ఊరేగింపుగా రావుగోపాలరావు కళాక్షేత్రానికి వెళ్లేందుకు చర్యలు చేపట్టారు.

# పోలింగ్ బూత్‌ల పరిశీలన



కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిది అంబేడ్కర్ నగర్, నరేంద్ర నగర్, జ్యోతి నగర్ తది తర ప్రాంతల్లో వున్న పోలింగ్ బూత్‌లను ఎయిర్ పోర్ట్ జోన్ సి.ఐ జెర్రిపోతుల శ్రీనివాసరావు బుదవారం ఉదయం పరిశీలించారు . ఈమేరకు పోలింగ్ బూత్‌లలో మౌలిక వస తులు , కేంద్రానికి వచ్చే ప్రజలకు ఏవిధమైన సౌకర్యాలు వున్నాయి , ఓటింగ్ కేంద్రంలో రక్షణ తదితర విషయాలు పరిశీలిస్తున్నామన్నారు . ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిది లో మొత్తం 86 పోలింగ్ కేంద్రలు ఉన్నయని అందులో ఇప్పటికే 50 కేంద్రాలకు పైగా పరిశీలన నిర్వహించామని పోలింగ్ కేంద్రల పరిశీలన పూర్తయిన తర్వాత నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎ .ఎస్ .ఐ సుబేదా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ కక్షలతో దళితులపై దాడులు మానుకోవాలి

మాకవరపాలెం : రాజకీయ కక్షలతో అధికార పార్టీ నాయకులు దళితులపై దాడులు చేయడం మానుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల చలపతి డిమాండ్ చేశారు. బుధవారం వజ్రగడ గ్రామంలో అధికార పార్టీ నాయకుల పరోక్ష బాధితులైన నారికరణ బెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెన్నయ్యకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమార్తెల ఎన్నారన్నారు. పెళ్లి అయి ఇద్దరు కుమారులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు గానీ, ఇళ్లుగానీ ఇవ్వలేదన్నారు. పూర్వకాలం నుండి వారి సాగులో స్వాదీనంలో ఉన్న సెంటున్నర స్థలంలో ఇంటి నిర్మాణానికై పునాది తీసుకుంటున్న తరుణంలో అధికార పార్టీ నాయకులు తహశీల్దార్‌కి తప్పుడు ఫిర్యాదులు చేసి స్థలంలో బోర్లు పెట్టించడం అన్యాయమన్నారు. అవసరమైతే ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇకనైనా దళితుల పట్ల పాలకులు రాజకీయ కక్షలు మానాలని హితవు పలికారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఎందుకు చేసినట్టు

పెద్దనోట్ల రద్దుపై ఇన్నాళ్లుగా అందరూ చెబుతున్నదే నిజమైంది. నోట్ల రద్దుతో ప్రయోజనం ఉండదని ఆనాడే ఆర్‌బీఐ స్పష్టం చేసిందన్న విషయం వెలుగులోకి వచ్చింది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద ఓ హక్కుల కార్యకర్త సేకరించిన సమాచారాన్ని కామన్‌వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్ వెబ్‌సైట్‌లో పోస్టు చేయటంతో పెద్దనోట్ల రద్దుకు ముందు ఆర్‌బీఐ బోర్డు సమావేశం ఏం చెప్పిందో వెలుగుచూసింది. 2016 నవంబర్ 8న రాత్రి ప్రధాని నరేంద్ర మోదీ అకస్మాత్తుగా తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయానికి ముందు ఆర్‌బీఐ బోర్డు సమావేశం జరిగిం ది. ఆ సమావేశానికి అప్పటి ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నేతృత్వం వహించగా, నాడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి హోదాలో ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ ఓ డైరెక్టర్‌గా పాలుపంచుకున్నారు. ఆ సమావేశంలో ప్రభుత్వం చెబుతున్న వాదనను సమర్థించకుండా, నల్లధనం అనేది ఎక్కువ శాతం నగదు రూపంలో లేదని, రియల్ ఎస్టేట్ ఆస్తులు, బంగారం రూపంలో ఉందని చెబుతూ, నోట్లరద్దు నిర్ణయంతో సంబంధిత ఆస్తులు, నల్లధనంపై ఏమాత్రం ప్రతికూల ప్రభా వం చూపదని తేల్చిచెప్పింది. అయినా ఆర్‌బీఐ అభి ప్రాయాన్ని కాదని, నల్లధనం నియంత్రణ, నకిలీ కరెన్సీ ప్రవాహానికి అడ్డుకట్ట వేయడానికని చెబుతూ 500, 1000 రూపాయల నోట్లను రద్దుచేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ పిడుగులాంటి నిర్ణయంతో పెద్ద పెద్ద వ్యాపార కుబేరులు, బడా పెట్టుబడి దారులు ఏ ఇబ్బందులు పడిన దాఖలాల్లేవు కానీ, దేశంలోని చిన్న, మధ్యతరహా వ్యాపారస్తులు, మధ్యతరగతి ప్రజలు, పేదలు, గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిత్యావసరాల కొనుగోలుకు సొమ్ము కోసం సామాన్యులు గంటల తరబడి బ్యాంకుల ముందు లైన్లు కట్టాల్సి వచ్చింది. ఎంతోమంది బడుగు ప్రాణులు బ్యాంకు క్యూ లైన్లలోనే ప్రాణాలు వదిలిన దుస్థితి ఏర్పడింది. ప్రధాని మోదీ పెద్దనోట్ల రద్దుతో నల్లకుబేరుల నడ్డి విరుగుతుందని చెప్పుకొచ్చారు. దేశంలో పెచ్చరిల్లుతున్న ఉగ్రమూకల ఆర్థిక మూలాలు పెకిలింపబడుతాయనీ, కశ్మీర్‌లాం టి ప్రాంతంలో స్టోన్ పెల్టర్ ఘటనలు మాయ మవుతాయని నమ్మబలికారు. దీంతో ప్రజలు ఎన్ని ఇబ్బందులెదురైనా ఓ మంచి కార్యానికి సహనంతో సహకరించాలని భావించారు. కానీ కాలం గడుస్తున్నకొద్దీ మోదీ చెప్పిన కారణాలు నమ్మదగినవిగా అనిపించలేదు. కశ్మీర్‌లో రాళ్లు విసిరే అల్లరిమూకల ఆగడాలు తగ్గలేదు. ఉగ్రవాదుల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టలే దు. కానీ ప్రజలు మాత్రం తమ దైనందిన జీవితావసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడా ల్సి వచ్చింది. మరోవైపు నల్ల కుబేరులు, బ్యాం కుల్లో లక్షల కోట్ల అప్పులతో భారీ కుంభకోణాలకు పాల్పడినవారు దర్జాగా దేశం విడిచి పారిపోయారు. నీరవ్ మోదీ, విజయ్ మాల్యా లాంటి నల్లకుబేరుల పట్ల మోదీ ప్రభుత్వం అనుసరించిన తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో నోట్లరద్దు నిర్ణయంతో మోదీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని తేలిపోయింది. గతంలో కొన్నిదేశాలు ఆర్థిక అనిశ్చితి నుంచి గట్టెక్కి సుస్థిరత సాధించడానికి నోట్లను రద్దుచేసిన ఉందంతాలున్నాయి. కానీ ఆర్థికవ్యవస్థ సుస్థిరంగా ఉన్న దశలో నోట్లను రద్దుచేసి అనిశ్చితిని సృష్టించడం పట్ల ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయారు. దేశంలోని 85 శాతం కరెన్సీని రద్దుచేస్తే ఆర్థిక రంగానికి ఎంత నష్టం వాటిల్లుతుందో ఊహాతీతమేమీ కాదు. నోట్లరద్దుతో ఆశించిన ఫలితాలు రాకున్నా, సానుకూల ప్రయోజనాలు అసలే లేవని చెప్పలేం. నోట్లరద్దు తర్వాత ఆర్థిక వ్యవహారాలు గణనీయంగా ఆన్‌లైన్, డిజిటల్ చెల్లింపుల రూపంలోకి మారాయి. గ్రామీణ ప్రాంతాలు సహా అంతటా ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారా జరుగ టం ప్రారంభమైంది. దీర్ఘకాలికంగా డిజిటల్ లావాదేవీలకు మార్గం పడింది. అయితే అనేక మంది తలపండిన ఆర్థికవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలంతా నోట్లరద్దు కుదుపుతో ఆర్థికవ్యవస్థకు నష్టమే కానీ ప్రయోజనం శూన్యమని అభిప్రాయపడ్డారు. నోట్లరద్దుకు ముందు యురోపియన్ యూనియన్ కూడా పెద్దనోట్ల రద్దుతో ఉగ్రభూతం కోరలు విరుగుతాయని చెప్పింది. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తదితరదేశాల్లో జరిగిన బాంబుపేలుళ్ల నేపథ్యంలో ఆ దేశాలు ఈ విధంగా చెప్పుకొచ్చాయి. కానీ అదంతా వట్టి మాటేనని అనుభవంలో తెలిసివచ్చింది. కానీ ఆ దేశాల్లో పాత నోట్లను రద్దుచేయడానికి దాదాపు మూడేండ్ల కసరత్తు జరిగింది. ముందే యూరోలను ప్రవేశపెట్టి ఆ తర్వాత పాత వాటిని రద్దుచేశారు. భారత్‌లో కూడా దీనికి భిన్నమైన సానుకూల ఫలితాలు లేవు. అయితే పెద్దనోట్ల రద్దుకు మరేదో ప్రబల కారణం ఉన్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల రోజువారీ జీవన వ్యవహారాలను కూడా పన్ను చెల్లింపు పరిధిలోకి తెచ్చే ప్రక్రియ ఒకటి కొనసాగుతున్నట్లు కనిపిస్తున్నది. పెద్ద వ్యాపారులకు ప్రత్యక్ష పన్నులను క్రమంగా తగ్గిస్తూ, ప్రజలపై పరోక్ష పన్నుల భారాన్ని పెంచే ప్రక్రియ సాగుతుండటం గమనార్హం.

## ముస్లింలంతా వాసుపల్లి వైపే...

### అండగా వుంటామని భరోసా



విశాఖపట్నం : గత ఎన్నికల్లో ఆదరించి ఘన విజయం అందించిన ముస్లింల రుణం తీర్చుకుంటామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. విశాఖ దక్షిణం, బుక్కావీధిలో ఉన్న యాసిన్ బాబా దర్గాను ఆయన బుధవారం సందర్శించారు. బాబాకు ఛాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లీంలు ఆయనను కలుసుకున్నారు. ముస్లీం కుటుంబాలన్నీ వాసుపల్లి వైపే ఉన్నాయని ప్రకటించారు. ఎన్నికల్లో అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోడి నర్సింహాచారి, బెహరా వెంకటరత్నం, హనీఫ్, జఫ్రుల్లా, బుచ్చారామిరెడ్డి, మైలపల్లి శ్రీను, వలిశెట్టి తాతాజీ, గనగళ్ల రామరాజు, గుంపిన అప్పలరాజు, చింతకాయల వాసు, కోటంశెట్టి కోటేశ్వరరావు, శెట్టి ధనరాజు, వెంకట అప్పారావు, పెద్ద సంఖ్యలో మస్లీంలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణం ముస్లిం అభ్యర్థికి కేటాయించాలి



విశాఖపట్నం : అనేక కారణాలతో రోజురోజుకూ మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా దక్షిణ నియోజకవర్గం ముస్లీం మైనార్టీకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని టీడీపీ ముఖ్యమంత్రిని మహ్మద్ షాదిక్ అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ సోదరుడు నజీర్ పోటీ చేసేందుకు అడిగిన ఉత్తర నియోజకవర్గం సీటు లోకేష్‌కు కేటాయించడం వలన దక్షిణ నియోజకవర్గంలోనైనా తనకు సీటు కేటా యించాలన్నారు. ముస్లీంలకు అనుబంధం వున్న పాత పట్టణంలో రెండుసార్లు ముస్లీం అభ్యర్థులు ఎమ్మెల్యేగా నెగ్గారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం టీడీపీ మహిళా నేతలు, ముస్లీం సోదరులు చెన్న రామారావు, గోవిందరావు, మహ్మద్ వియార్ ఉల్లా, అప్పల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దీదీ సర్కార్‌పై ఈసీకి బీజేపీ నేతల ఫిర్యాదు



న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌పై ప్రత్యేకంగా ద ృష్టిసారించిన బీజేపీ అందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ చీఫ్ అమిత్ షాల ర్యాలీలతో హోరెత్తించిన కమలనాధులు బెంగాల్‌లో కనీసం 22 లోక్‌సభ స్థానాల్లో గెలుపు కోసం వ్యూహాలకు పదునుపెడుతున్నారు. బెంగాల్ సీఎం, త ృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రాబల్యానికి అడ్డుకట్ట వేసేందుకు పావులు కదుపుతున్నారు. ఇక బుధవారం ఎన్నికల కమిషన్‌ను కలిసిన బీజేపీ నేతలు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల ద ృష్ట్యా పశ్చిమ బెంగాల్‌ను సమస్యాత్మక రాష్ట్రంగా ప్రకటించాలని కోరారు.

బెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగే అవకాశం లేదని తాము ఈసీ ద ృష్టికి తీసుకువచ్చామని బీజేపీ ప్రతినిధి బ ృందానికి నేత ృత్వం వహించిన కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. స్థానిక సంస్థలు, గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింస, మ ృతుల వివరాలతో పాటు బీజేపీ నేతల హెలికాప్టర్ల ల్యాండింగ్‌కు అనుమతి నిరాకరణ వంటి అన్ని అంశాలను ఈసీకి నివేదించామన్నారు.మరోవైపు కేంద్రంలో నరేంద్ర మోదీ నేత ృత్వంలోని బీజేపీ సర్కార్‌ను బెంగాల్ సీఎం, త ృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, మోదీ ఓటమే లక్ష్యంగా అవస రమైతే తాను ప్రధాని నియోజకవర్గం వారణాసిలో ప్రచారం చేపడతానని దీదీ సంకేతాలిచ్చారు.



### రూ. 2వేల నోటుకోసం ఓ యువతి..

న్యూఢిల్లీ : రెండు వేల రూపాయల నోటు కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఓ యువతి రైలు పట్టాలపైకి దూకింది. ఆమెపై నుంచి మెట్రోరైల్ దూసుకెళ్లినా అద ృష్టం కొద్దీ బతికిబైట పడింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం ఢిల్లీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఓ 26 ఏళ్ల యువతి ఢిల్లీలోని ద్వారకా మోర్ మెట్రో స్టేషన్‌కు వచ్చింది. మరికొద్ది సేపట్లో రైలు వస్తుందనగా ఆమెకు చెందిన రెండువేల రూపాయల నోటు ఎగిరి పట్టాలపై పడింది. నోటు కోసం పట్టాలపైకి దూకిన ఆ యువతి నోటు తీసుకోవటంలో బిజీ అయ్యింది.బిజీలో అదే పట్టాలపై వేగంగా ఆమెవైపు వస్తున్న మెట్రోరైలును గమనించలేదు. అడుగుల దూరంలోకి రైలు రాగానే అది గమనించి వెంటనే పట్టాలపై నిలువుగా పడుకుండిపోయింది. ఆ మెట్రోరైలు ఆమెపై నుంచి కదిలివెళ్లిపోయింది. అయితే ఈ ఘటనలో ఆమెకు ఏ చిన్న గాయం కాకపోవడం అద ృష్టం. సీఐఎస్‌ఎఫ్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని, లిఖితపూర్వకంగా క్షమాపణ చెప్పటంతో వదిలేశారు.

## కవి సమయం

### విశ్వాంతర్యాలను జయిద్దాం... రండి

లేమా!.. లేమా!.. లేమా!
సృష్ఠిని వ్యతిరేకించలేమా!
సృష్ఠిని జయించలేమా!
అమరులపై జీవించలేమా!
విశ్వఖ్యాతిని నొందలేమా!... ఈఇలపై;
భగవంతుడు తన స్వార్థమును భూనుకొని
మానవులను పావులగా వాడుకొంటున్నాడు
తన అవసరం తీరేకా!
మనిషిని మట్టిపాలు చేస్తున్నాడు
ఈ విశ్వాంతర్యాలను మనిషి గమనించలేకున్నాడు... ॥లేమా॥
మనుష్యులపై గ్రహాలు-రాసులను ప్రయోగించి
వైకుంఠపాళి ఆటాడుకొంటున్నాడు
ఆ భగవంతుడు పెట్టె; ఎండా-వాన-చలిని జయించే మనిషి
మరణమును జయించలేడా!
సృష్ఠిని వ్యతిరేకించాలంటే;
మానవజాతి సమూలముగా ఉండకూడదు. ఈఇలపై;
జన-జనాలు జాగృతి నొందాలి
పెళ్లి చేసుకో... పిల్లలను కనక
అనుభూతి చెందు - నిరాహారదీక్ష పొందు
దేవుణ్ణి పూజించే నాథుడు ఉండబోడు ఈఇలపై
అప్పుడైనా - కళ్లు తెరుస్తాడెమో!
నీదంటూ ఆశలు కల్పించి
చివరికి అడియాశలు చేస్తూ;
చేజికించుకొంటున్నాడు - నీ సౌధవాలను,
అలాంటి భగవంతుణ్ణి విజృంభించుట నేరమా! ...॥లేమా॥
ఎవడికి వాడు వంశం-ఉత్పత్తి అంటూ పోతే;
భగవంతుణ్ణి జయించలేం
అందరం చచ్చెనా!... భగవంతుని జయిద్దాం
మరో జన్మలనైనా!... అమరులపై జీవిద్దాం - ఈఇలపై;
చావు కోసమేనా!... ఈ జీవితం
అంతదానికేనా! .. ఈ ఆర్భాటం
అనితికాలం లేకుండా ఉండాలంటే;
ఈ పృధ్విపై అమరులపై ఉండాలంటే;
మనలో మనం కక్షలు - కార్పణ్యాలు విడనాడి
సృష్ఠి భగవాణ్ణితో పోరాడుదాం
సృష్ఠి సూత్రాని తొలగిద్దాం
విశ్వాంతర్యాలను జయిద్దాం... ॥లేమా॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

మాసం : ఫా॥శుక్ల ; తిథి : అష్టమి రా.10.52; మృగశిర రా.12.40; ఉ.వ.6.46ల 8.19. గురువారం 14-03-2019

**మేషం** : రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమ నించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవటానికి యత్నించండి. బంధు వులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది. **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగా దాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరు కున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయా ణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

# బాబాను దర్శించిన యోగులు



శ్రీ స్వామి వామదేవ మహరాజ్

భగవాన్ బాబా నరనారాయణ గుహకు పంపిన 11మంది అదృష్టవంతులైన సాధకులలో ఈ 106 సంవత్సరాల అవధూత వామదేవ మహరాజ్ ఒకరు.

శ్రీ కాక భుశుండి అవధూత

భగవాన్ బాబా పదకొండు మంది సాధకులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేకమైన ఆశీస్సులతో పాటు, వారికి నిత్యము ఆహారం సమకూర్చే ఒక అక్షయపాత్రను ప్రసాదించి, హిమాలయాలలో బదరీనాథ్‌కు 25 మైళ్ళ దూరంలో వాయవ్యదిశలో నరనారాయణ పర్వతం మీద ఊర్వశీకుండ్ సమీపంలో ఒక నివాస యోగ్యమైన గుహలో తాపస జీవతం గడపమని పంపారు. భగవాన్‌బాబా అప్పుడప్పుడు ఆ గుహ ఆశ్రమంలో ప్రత్యక్షమై వారికి సాధనలో వచ్చిన సంశయాలను నివృత్తి చేస్తూ ఉన్నారు. సుమారు ఐదువందలు లేక వేయి సంవత్సరాల ఆయుష్షు కలిగిన మహా సిద్ధ పురుషులు అప్పుడప్పుడు ఈ నరనారాయణ గుహాశ్రమానికి వచ్చి వారితో బాబా గురించి సంభాషించి, అక్షయపాత్రలో బాబా సృష్టించిన ప్రసాదం స్వీకరించి వెళుతుండేవారు. అటువంటి సిద్ధపురుషులలో 1.కాక భుశుండి అవధూత 2. మరొక వేదాంత పరివ్రాజక సిద్ధపురుషుడు 3. మహావతారబాబా 4. బాబా సుందరదాస్ 5. దేవరియా బాబా. 6. భృగుబాబా వంటివారు కొందరు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యత్వం గుర్తించిన మహానుభావులు. కాక భుశుండి అవధూత అనేది వీరిపేరు కాదు. ఈ సిద్ధ పురుషుడు హిమాలయాలలో కాక భుశుండి పర్వతం మీద నివసిస్తున్నారని నరనారాయణ గుహలోని మన ఆశ్రమవాసులు వారిని అలా భావన చేశారు. వీరు మొదటిసారి నరనారాయణ గుహకు వచ్చినప్పుడు ఆశ్రమవాసులు 'అయ్యా! శివావతారమైన శ్రీ సత్యసాయినాథ భగవానుని గురించి మీ అభిప్రాయం తెలుసుకొనవచ్చునా?" అని అడిగారు. అప్పుడు ఆయన భగవద్గీత విభూతియోగంలోని

నమే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః!
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశష!

అనే శ్లోకం చెప్పి కృష్ణుడు అర్జునునితో 'అర్జునా! నా అవతార రహస్యమును దేవతలు ఏఱుగురు. ఋషులూ ఎఱుగరు. కారణమేమంటే దేవతలు మరియు మహర్షులకు నేను కారణభూతుడను, ఆదికర్తను!' అన్నాడు. ఇలా చెప్తూ ఆ అవధూత 'దివ్యస్థితి కలిగి, మంత్ర సాక్షాత్కారము చేసుకొనే మహర్షులు కూడా అవతారతత్వాన్ని గుర్తించలేనప్పుడు నావంటి సాధారణమైన వ్యక్తి వారిని ఎలా తెలుసుకోగలగుతాడు?' అని పలికారు. మరికొన్ని రోజులు గడిచాక ఒకసారి బాబావారి గురించి సంభాషణ వచ్చినప్పుడు కాక భుశుండి అవధూత 'అవతారమూర్తియైన భగవంతుని దర్శనం చేసుకొని వారి అనుగ్రహాన్ని పొందుతున్న మీరు అత్యంత అదృష్టవంతులు. కాని అవతారమూర్తి మమ్మల్ని దగ్గరకు రానీయటంలేదు. ఇటు వంటి స్థితిలో వారి ఆశీర్వాదం లభించటం మాకు అసాధ్యంగా ఉంది' అన్నారు. ఈ సిద్ధ పురుషుని మాటలను బట్టి వీరు సాయినాథుణ్ణి అవతారమూర్తిగా స్వీకరించారని, వారి అను గ్రహం కోసం తపన చెందుతున్నారని స్పష్టమవుతున్నది.

## సంకీర్తన

శ్రీ వేదాంత పరివ్రాజక సిద్ధ పురుషుడు

ఈ మహాపురుషుని పేరు అడిగే సాహసం ఆశ్రమ వాసులెవ్వరూ చేయలేదు. ఈ మహనీయుడు నరనారాయణ గుహకు వచ్చి ఆధ్యాత్మిక సంభాషణ చేస్తున్నప్పుడు బాబా పంపిన ఆశ్రమవాసులు వారితో మెల్లగా తాము సత్యసాయి బాబావారు పంపగా వచ్చిన సాధకులమని, ఆ విశేషాలు వివరించి చెప్పినప్పుడు ఆ సిద్ధ పురుషుడు వారితో 'అవును, శివుడు సత్యసాయిబాబా రూపంలో అవతారం దాల్చడు! కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆయన మావంటి సిద్ధ పురుషుల్ని దగ్గరకు రానీయటం లేదు' అన్నారు.

ఆ మహ నీయుని మాటల్లో కూడా బాబాను పరమ శివుని అవతారంగా అంగీకరించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

...సశేషం



బాబ్జి

## అన్నసమారాధన ప్రారంభించిన విజయబాబు



భీమునిపట్నం: భీమిలి మండలం లక్ష్మిపురం గ్రామములో శ్రీ బంగారమ తల్లి ఆలయ పునఃప్రారంభం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం అన్నదానాన్ని చిక్కాల.విజయబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఎ ఛైర్మన్ గాడు వెంకటప్పడు , మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, జడ్పీటీసీ.ఎస్. అప్పారావు,యరబాల అనిల్ ప్రసాద్ , గాడు తాతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి



భీమునిపట్నం: ఆనందపురం మండలం, బోయిపాలెంలో యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఆనందపురం పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం బోయిపాలెం గంభీరం కు చెందిన పిల్లి.వెంకటేష్ (24) విశాఖ జీవిఎంసి లో కాంట్రాక్టు ఉద్యోగి పనిచేస్తున్నాడు మంగళవారం తన బైక్ పై విధులు నిర్వహించడానికి రాత్రి ఎనిమిది గంటలకి ఇంటి నుంచి వెళ్ళాడు. కాగా రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. కాగా బుధవారం ఉదయం వెంకటేష్ తండ్రి రాము ఉదయం తన పొలంకి నీరు పెడదామని వెల్ల గా అక్కడ గోడ వారగా కాలి వున్న మంటలు కనిపించడం తో అక్కడకి వెళ్లి చూసేసరికి మృతదేహం కాలిపోయి కనిపించింది. మృతిడి చేతికి ఉన్న ఉంగరంను చూసి తన కుమారుడు వెంకటేష్ దేనని గుర్తించి అక్కడ కుప్ప కూలిపోయాడు. అక్కడ వున్న స్థానికులు పోలీసులు కు చెప్పడం తో ఎ.సి.పి. ప్రసన్నకుమార్,సి.ఐ. శంకర్రావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయితే మృతుడి చేతులు కాళ్ళ కు జిఐ వైరుతో కట్టి ఉండడంతో అనుమానస్పద మృతి గా పోలీసులు తెలిపారు. మృతుడి ప్రక్కన సూసైడ్ లెటర్ ఉంది. అయితే ఇది హత్యా,ఆత్మహత్య అనే విషయంపై పోలీసులు కేసు నమోధు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## రావాలి జగన్.. కావాలి అవంతి..



భీమిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అవంతి.శ్రీనివాస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం భీమిలి మండలం భోడమెట్టవానిపాలెం, దాకమర్రి గ్రామాలలో రావాలి జగన్ కావాలి అవంతి కార్యక్రమంలో పాల్గొన్నారు అవంతి కి అక్కడ ప్రజలు ఘణ స్వాగతం పలికారు అనంతరం గ్రామ ప్రజలు అవంతీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో సుమారు వంద మంది చేరారు ఈ కార్యక్రమంలో భీమిలి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లూరి.పైడప్పడు మరియు దాట్ల.పెదబాబు వెంపాడ.శ్రీనివాసరెడ్డి, బోని.శ్రీను, ఆంధ్రచైతన్యపార్టీ అధ్యక్షులు కె. రామానాయుడు ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సత్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు ఉచిత మందుల పంపిణీ




అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సాయి సత్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు హనుమకొండ అర్బన్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తం గారి ఆద్వర్యంలో స్దానిన గ్రామీణ వైద్యుడు పదిలం.బెన్నబాబు అధ్యక్షతన సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తం, జి.రేణుక,ఎ.రామచంద్రరావు,ఎ.మంజుల,సువర్ణముఖి,సుచరిత,వ సంతకుమార్,సుధాకరరావు,అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్

ముంబయి: జుట్టు ఒత్తుగా ఉండేందుకు ఓ వ్యాపారి చేసిన ప్రయత్నం అతడి ప్రాణం తీసింది. హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న రెండు రోజుల్లోనే ఆ వ్యాపారి మృతిచెందిన ఘటన ముంబయిలోని పవాయ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పవాయ్ ప్రాంతానికి చెందిన శ్రవణ్ కుమార్ చౌదరి మార్చి 7న ఓ ప్రయివేటు క్లినిక్‌లో హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్నాడు. దాదాపు 12 గంటల పాటు ఈ ప్రక్రియ జరిగింది. అయితే హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ జరిగిన మరుసటి రోజే శ్రవణ్ అనారోగ్యానికి గురయ్యాడు. గొంతు, ముఖం వాచిపోవడంతో పాటు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది ఎదురవడంతో కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మార్చి 9న శ్రవణ్ ప్రాణాలు కోల్పోయాడు. ఎలర్జీ కారణంగానే శ్రవణ్ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

## పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లక్ష్మివాడ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం రిటె%ర్డ్ ఉపాధ్యాయుడు జె. వీరభద్రరావు స్పోర్ట్స్ యూనిఫాం ను అందజేశారు. సుమారు పదివేల రూపాయల వ్యయంతో విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సిహెచ్ వి వి సత్యప్రసాద్ మాట్లాడుతూ వీరభద్రరావు కుటుంబ సహకారం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించే వారు చరిత్రలో నిలిచిపోతారని విద్యాశాఖాధికారి అన్నారు. ఈ పాఠశాలలో విద్యాబోధన ట్యాబ్ ల ద్వారా సాంకేతికతతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలియజేశారు. అనంతరం జె. వీరభద్రరావు ని పాఠశాల సిబ్బంది చిరు సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సిహెచ్ వి వి సత్యప్రసాద్, కె. ధర్మారావు, చంద్రసూర్యం, రత్నకుమారి, లోక్ నాథ్, రమేష్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరంలో ఎమ్మెల్యే కుర్చీ ఎవరిది?





ముమ్మిడివరం(భైరవస్వామి) : ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ. పోలవరం, తాళ్ళరేవు మండలాల్లో త్రిముఖ పోటీ నెలకొంది.ఆ పార్టీ గెలుస్తుంది! ఈ పార్టీ గెలుస్తుంది! అని పలువురు చెబుతున్నారే తప్ప ప్రజల నాడి ఎటువెలుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. కులాలు వారీగా, అభివృద్ధి వారీగా, అభిమానంతో ఓటు చీలిపోతుంది. ప్రజలు పార్టీ జెండా పట్టినప్పటికీ వారి ఓట్లు ఎవరికి వేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ముమ్మిడివరం నియోజకవర్గం లో మారుమూల గ్రామాల్లో కూడా త్రిముఖ పార్టీ కేడర్ బలంగా ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ సతీష్ కుమార్, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పితాని బాలకృష్ణ పోటీలో ఉన్నారు.

ఈ ముగ్గురు గట్టి పోటీనే ఇస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కేడర్ ఉన్న చోట ఫేన్ గాలి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కేడర్ ఉన్న చోట సైకిల్ జోరు, టీడీపీ వైసీపి కేడర్ ఉన్న చోట దాహం తీర్చే గాజుగ్లాసు(జనసేన), జనసేన పార్టీ కేడర్ ఉన్న చోట వైసీపి, టీడీపీ ఈ విధంగా దర్శనమిస్తున్నాయి.

దీంతో ఇది గెలుస్తుంది అది గెలుస్తుంది అని తమ తమ పార్టీ నాయకులు చెప్పుకోవడమేతప్ప నిజానికి ఏది గెలుస్తుంది అనేది ప్రజలకే తెలియాలి! ముమ్మిడివరం ఎమ్మెల్యే కుర్చీ ఎవరికి సొంతమనేది వేచి చూడాలి.

## టి.డి.పి తోనే ఏజెన్సీ అభివృధి



అరకులోయ: విశాఖ గిరిజన మన్యం ప్రాంతం అభివృధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం గద్దె ఎక్కుతే తప్ప విశాఖ ఏజెన్సీ ప్రాంతం అభివృధి చేందదు అని తాజమాజి గిరిజన మరియు ఆరోగ్యశాఖ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్ గారు టూరిజం పున్నమి గోష్టిలో జరిగిన సమావేశంలో అన్నారు.ఈ సందర్బంగా ఆయనా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గారు సి.ఎం వుండి అందరికి న్యాయం చేసి అన్ని పథాకలు పెట్టరు అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు గుర్తించీ టి.డి.పి ప్రభుత్వాన్ని ఓటు వేసి గెలిపిస్తే ప్రతి పేదోడికి మంచి రోజులుంటాయి అన్నారు.అలాగే స్వర్గీయులు నాన్నా,సోమ గారు గిరిజనుల కోసం ప్రాణం ఇచారు అని,2019 లో మన ప్రభుత్వం వస్తేనె పేడోడ్కి మేలు జరుగుతుంది అని ఆయనా అన్నారు.

## బీజేపీ బలోపేతం కోసం ఇంటింటి ప్రచారం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో బిజేపిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రత్తిపాడు నియోజకవర్గ అసెంబ్లి కన్వీనర్ చిలుకూరి రామ్ కుమార్ ప్రారంబించిన ఇంటింటికి బిజేపి కర్యక్రమంలో భాగంగా శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో పర్యటించారు ఈ కర్యక్రమంలో ఆయన మట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందని విశాల ప్రయోజనాలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీటే వేసిందని. 2019 సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైందని. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏన్నో విజయాలు సాధించింది అని రైతుల కోసం

ప్రదానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి లో భాగంగా 23 లక్షల 22000 మంది రైతుల బ్యాంకు ఖాతాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందిఅని ఇప్పటివరకు 14 లక్షల 41 వేల మంది రైతులకు రెండు వేల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగిందిని ఈరోజు మరో 97 వేల మంది రైతులకు ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరుగుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గ బిజేపి అసేంబ్లి కన్వీనర్ చిలుకూరి రామ్ కుమార్ వివరించారు.

ఈ కర్యక్రమంలో రాష్ట యువమోర్చా సభ్యులు అద్దట్ర వేంకన్నదోర. కాకినాడ పార్లమేంటరి మీడియా కో కన్వీనర్ శంఖవరం మండల ప్రదాన కార్యదర్శి పడాల నాగు.జిల్లా కార్యవర్గ సభ్యులు గంటా బాలుదోర.అద్దట్ర వరహాలబాబు. బాలిపల్లి చక్రధర్,శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## ముందడుగు ప్రజాపార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా గంపల.రాజు

అన్నవరం: తూ.గో.జిల్లా ముందడుగు ప్రజా పార్టీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గారు బుధవారం ఎస్సీ సెల్ ను ఏర్పాటు చేసారు.అదేవిధంగా ఎస్సీ సెల్ విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా గంపల.రాజును నియమించినట్లు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఆయనకు నియామక పత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ పార్టీ విధివిధానాలను ప్రజలలోకి తీసుకెల్తానని,పార్టీ గెలుపునకు రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తానని, రాష్ట్ర స్థాయిలో పార్టీ అధ్యక్షులు నన్ను నమ్మి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని,తన పర బేధం లేకుండా అర్హులందరికి న్యాయం చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమమ్ లో పార్టీ ఉపాధ్యక్షులు నాగేంద్ర రాజు,పార్టీ జనరల్ సెక్రటరీ ప్రవీణ్, గ్రేస్ పార్టీ కొసాధికారి పావని, పార్టీ నాయకులు పిల్లి బలరాముడు,ఇండుగబల్లి. నూకరాజు, ఆర్.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండ చూడాలి

### ఎంపీపీ రాజాన రమేష్ కుమార్




అచ్యుతాపురం : రానున్న వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండ చూడాలని ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ అన్నారు .బుధవారం మండల కార్యలయంలో ఎంపీపీ అద్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది .ఈ సమావేశంలో జడ్పీటిసీ జనపరెడ్డి శ్రీనివాసరావు ,ఎంపీడీఓ బలరాముడు ,ఎంపీటీసీ లు ,వివిద శాఖ అదికారులు పాల్గొన్నారు

## వైకాపాలోకి తోట నరసింహం, పీవీపీ

హైదరాబాద్: కాకినాడకు చెందిన తెదేపా ఎంపీ తోట నరసింహం దంపతులు వైకాపాలో చేరారు. ఆయనతో పాటు వ్యాపారవేత్త పొట్లూరి వరప్రసాద్ (పీవీపీ), సినీ నటుడు రాజా రవీంద్ర కూడా వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. లోటస్ పాండ్‌లో జగన్ సమక్షంలో బుధవారం వారు పార్టీ కండువా కప్పు





కున్నారు. కాకినాడ ఎంపీ తోట నరసింహం వైకాపాలో చేరుతున్నట్లు మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తన భార్య వాణికి అడగ్గానే పెద్దాపురం నియోజకవర్గం నుంచి పోటీచేసేందుకు వైకాపా అవకాశం ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిత్వానికి పీవీపీ పేరును దాదాపు ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## వైకాపాలో మొదలైన రాజీనామాల పర్వం నేడు దాడి సత్యనారాయణ రాజీనామా



ములగాడ: రానున్న సార్వత్రిక ఎన్నికల కు ముందే వైసీపీలో రాజీనామాల పర్వం మొదలైంది తాజాగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అసలు 32 సంవత్సరాలు రాజకీయ అనుభవం కలిగిన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ నేడు పార్టీకి రాజీనామా చేశారు గత పది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న దాడి సత్యనారాయణ విశాఖ నగర వైసిపి అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ ప్రవర్తన పట్ల అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేసి తన అసమ్మతిని బహిర్గతంగానే వెల్లడించారు. గతంలో విజయ భాను దినపత్రికలో ప్రచురితమైన దాడి సత్యనారాయణ కథనం ప్రకారం దాడి సత్యనారాయణ నేడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కి పంపించారు తాను ఏ పార్టీలో చేరుతున్నానని త్వరలోనే వెల్లడిస్తానని సభాముఖంగా తెలియజేశారు.ఎన్ని సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన దాడి సత్యనారాయణ పార్టీ వీడటంపై ప్రజల్లో అంచనాలు తారుమారయ్యాయి రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఎదురుదెబ్బ తగులుతుంది అన్ని ప్రజా అభిప్రాయం కూడా వెల్లడవుతోంది దాడి సత్యనారాయణ అభిమానులు కార్యకర్తలు తనతో పాటు వైసీపీ వీడుతారని తనతో పాటు అడుగులు వేస్తారని దాడి సత్యనారాయణ తెలియజేశారు

# అన్నీ మంచి శకునాలే..

**-కొనుగోళ్ల జోష్‌లో మదుపరులు**
**-భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు**
**-సెన్సెక్స్ 482, నిఫ్టీ 133 పాయింట్లు వృద్ధి**
**-కలిసొచ్చిన విదేశీ పెట్టుబడులు, రూపాయి విలువ**



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 481.56 పాయింట్లు ఎగబాకి 37,535.66 వద్ద స్థిరపడగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 11,300 స్థాయిని అధిగమించి 133.15 పాయింట్ల లాభంతో 11,301.20 వద్ద నిలిచింది. విదేశీ మదుపరుల నుంచి నిలకడగా పెట్టుబడుల రాక, డాలర్‌తో పోల్చి తే రూపాయి మారకం విలువ బలపడటం, కేంద్రంలో ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందన్న అంచనాలు.. మదుపరులను కొనుగోళ్ల వైపునకు నడిపించాయి. అలాగే అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల లాభాల ప్రభావం కూడా భారతీయ స్టాక్ మార్కెట్లపై కనిపించింది. సోమవారం కూడా సూచీలు భారీ లాభాలనే అందుకోగా, ఈ రెండు రోజుల్లో సెన్సెక్స్ 864.23 పాయింట్లు, నిఫ్టీ 265.80 పాయింట్లు ఎగిశాయి. ఇక ఈ నెలలో ఇప్పటిదాకా సెన్సెక్స్ 1,668.22 పాయింట్లు, నిఫ్టీ 508.4 పాయింట్ల మేర లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లలో ప్రధాన సూచీలైన హాంకాంగ్ 1.46 శాతం, షాంఘై 1.10 శాతం, కొరియా 0.89 శాతం, జపాన్ 1.79 శాతం చొప్పున లాభపడ్డాయి. ఐరోపా మార్కెట్లలోనూ కీలక సూచీలైన జర్మనీ 0.28 శాతం, ఫ్రాన్స్ 0.28 శాతం మేర పుంజుకోగా, బ్రిటన్ సూచీ మాత్రం 0.32 శాతం నష్టపోయింది. అటు అమెరికా మార్కెట్లలో కూడా లాభాలే నమోదైయ్యాయి.

**రెండు నెలల గరిష్ఠానికి రూపాయి**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మంగళవారం రెండు నెలలకుపైగా గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. 18 పైసలు పెరిగి 69.71 వద్ద స్థిరపడింది. ఎగుమతిదారులు డాలర్లను అమ్మేయగా, బ్యాంకర్లూ రూపాయికి మద్దతునిస్తూ డాలర్ల విక్రయాలు జరిపారు. దేశీయ మార్కెట్లలోకి పెరిగిన విదేశీ పెట్టుబడుల ప్రవాహం కూడా రూపాయి విలువకు అండగా నిలిచింది.

**కార్పొరేట్ బాండ్లకు ఉత్సాహం**

మరోవైపు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ.. కార్పొరేట్ బాండ్లలో విదేశీ పెట్టుబడుల పరిమితిని ఎత్తివేసింది. ఓ సంస్థలో 20 శాతానికి మించి కార్పొరేట్ బాండ్ పోర్ట్‌ఫోలియోను విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) కలిగి ఉండరాదని నిరుడు జూన్‌లో సెబీ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సూచనల మేరకు ఈ పరిమితిని ఉపసంహరించుకుంటున్నట్లు మంగళవారం సెబీ ప్రకటించింది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

**రియల్టీ షేర్లు ఆకర్షణీయం**

రియల్ ఎస్టేట్ రంగ షేర్ల కొనుగోలుకు మదుపరులు అమితాసక్తిని కనబరిచా రు. దీంతో ఈ రంగ సూచీ 2.60 శాతం పెరిగింది. టెలికం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ రంగాల షేర్లూ మదుపరులను ఆకట్టుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ షేర్ విలువ అత్యధికంగా 4.61 శాతం పెరిగింది. ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, సన్ ఫార్మా, ఆర్‌ఐఎల్, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా మోటా ర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ల విలువ కూడా 3.69 శాతం మేర పుంజుకున్నది. బజాజ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, ఎన్టీపీసీ, కోల్ ఇండియా, యెస్ బ్యాంక్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ, హీరో మోటోకార్ప్ షేర్ల విలువా 1.13 శాతం పెరిగిం ది. అయితే రూపాయి విలువ బలపడటంతో ఐటీ రంగ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మ హీంద్రా, మిండ్‌ట్రీ షేర్లు 1.22 శాతం క్షీణించాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేరు 5 శాతానికిపైగా పడిపోయింది.

# అవన్నీ అసత్య వార్తలే

**-నీరవ్ అప్పగింతకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం**
**-మీడియా ఆరోపణలను ఖండించిన ఈడీ**

న్యూఢిల్లీ: నీరవ్ మోదీని భారత్‌కు రప్పించడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) స్పష్టం చేసింది. నీరవ్ లండన్ వీధుల్లో తిరుగుతున్న దృశ్యాలను ఇటీవల ఓ బ్రిటన్ మీడియా సంస్థ చూపించిన నేపథ్యంలో నీరవ్ అప్పగింతకు అక్కడి అధికారులు సాయం చేస్తామంటున్నా.. భారత దర్యాప్తు సంస్థలు మాత్రం స్పందించడం లేదన్న వార్తలు బ్రిటీష్ మీడియాలో గుప్పుమన్నాయి. దీనిపై ఈడీ స్పందిస్తూ అవన్నీ అసత్య వార్తలేనని కొట్టిపారేసింది. కేవలం ఊహాగానాలని, నిరాధార ఆరోపణలని రెండు పేజీల వివరణ ఇచ్చింది. ఇప్పటికే నీరవ్‌పై మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కేసులు నమోదు చేశామని, చార్జిషీట్లు దాఖలు పరిచామని, కోర్టుల నుంచి నాన్-బెయిలబుల్ వారెంట్లను జారీ చేయించుకున్నామని గుర్తుచేసింది. లండన్‌లోని వెస్ట్ ఎండ్‌లోగల తోటెన్‌హామ్ కోర్టు రోడ్డులో ఉన్న సెంటర్ పాయింట్ టవర్ అనే లగ్జరీ అపార్టుమెంట్‌లో త్రిబుల్ బెడ్‌రూం ఫ్లాట్ తీసుకుని నీరవ్ ఉంటున్నట్లు గత వారం స్పష్టమైన విషయం తెలిసిందే. ఈ ఫ్లాట్ విలువ 8 మిలియన్ పౌండ్లు. భారతీయ కరెన్సీలో దాదాపు రూ.73 కోట్లు. ఇక్కడ రూ.15.50 లక్షల




నెలసరి అద్దె చెల్లించి నీరవ్ నివాసముంటున్నాడని బ్రిటన్ దినపత్రిక ది డైలీ టెలిగ్రాఫ్ ప్రకటించింది. ఓ వీడియోలో రూ.9 లక్షల విలువైన ఆస్ట్రిచ్ లెదర్ జాకెట్ వేసుకుని లండన్ వీధుల్లో నీరవ్ దర్జాగా తిరుగుతున్న దృశ్యాలూ కనిపిస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ను రూ.14,000 కోట్లు ముంచి వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ విదేశాలకు పారిపోయిన విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో నీరవ్ మేనమామ, రత్నాల వర్తకుడు మెహుల్ చోక్సీ కూడా ప్రధాన నిందితుడిగా ఉండగా, వీరిరువురు కుటుంబ సభ్యులతోసహా గతేడాది జనవరిలో విదేశాలకు చెక్కేశారు. వీరిద్దరిపై ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ అవగా, ఈ నెల 9న కూడా బ్రిటన్ హోం శాఖను నీరవ్ అప్పగింతకు విజ్ఞప్తి చేశామని ఈడీ స్పష్టం చేసింది.

# 26న ఎస్‌బీఐ ఎన్‌పీఏల వేలం

**-విక్రయానికి రూ.2,338 కోట్ల మొండి బకాయిలు**




ముంబై: ప్రభుత్వ రంగ బ్యాం కింగ్ దిగ్గజం ఎస్‌బీఐ.. ఈ నెల 26న రూ.2,337.88 కోట్ల విలువైన ఆరు మొండి బకాయిల (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)ను వేలం వేయనున్నది.

ఆసక్తిగల బ్యాంకులు, ఏఆర్‌సీలు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఇతర ఆర్థిక సంస్థలు పాల్గొనవచ్చని మంగళవారం తమ వెబ్‌సైట్‌లో ఎస్‌బీఐ స్పష్టం చేసింది. కాగా, అమ్మకానికి పెడుతున్న ఎన్‌పీఏల్లో ఇండియన్ స్టీల్ కార్పొరేషన్ (రూ.928. 88 కోట్లు), జై బాలాజీ ఇండస్ట్రీస్ (రూ.859.33 కోట్లు), కోహినూర్ ప్లానెట్ కన్‌స్ట్రక్షన్ (రూ.207.77 కోట్లు), మిట్టల్ కార్ప్ (రూ.116.34 కోట్లు), ఎంపీఎల్ గ్లోబల్ స్టీల్ (రూ.100.18 కోట్లు), శ్రీ వైష్ణవ్ ఇస్పాత్ (రూ.82.52 కోట్లు), గతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (రూ.42.86 కోట్లు) ఉన్నాయి. ఇందులో మిట్టల్ కా ర్ప్, శ్రీ వైష్ణవ్ ఎన్‌పీఏలు మినహా మిగతావాటిని స్విస్ చాలెంజ్ పద్ధతి కింద వేలం వేస్తామని ఎస్‌బీఐ తెలిపింది.

# ఆహార ధరలకు రెక్కలు

న్యూఢిల్లీ: ఆహార పదార్థాల ధరలు మళ్లీ కొండెక్కాయి. గడిచిన కొన్ని నెలలుగా నిలకడగా ఉన్న కొన్ని ఆహార పదార్థాల ధరలు గడిచిన నెలలో భారీగా పెరుగడంతో రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు నాలుగు నెలల గరిష్ఠ స్థాయిని తాకాయి. ఫిబ్రవరిలో 2.57 శాతంగా నమోదైనట్లు కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించింది. అక్టోబర్ 2018లో నమోదైన 3.38 శాతం తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి. ఫిబ్రవరి 2018లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.44 శాతంగా ఉన్నది. గతేడాది ఫిబ్రవరిలో 3.26 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణ సూచీ ఈసారి -0.66 శాతానికి తగ్గింది. ఈ ఏడాది తొలి నెలలో నమోదైన కన్స్యూమర్ ఫుడ్ ధరల సూచీతో పోలిస్తే ఆ తర్వాతి నెలలో స్వల్పంగా పెరిగి 0.15 శాతానికి చేరుకున్నది. ప్రొటీన్ ఆధారిత ఆహార ఉత్పత్తులైన మాంసం, చేప లు, కోడిగుడ్లు మరింత ప్రియమయ్యాయి. గడిచిన నెలలో వీటి ధరలు వరుసగా 5.92 శాతం వరకు ఎగబాకాయి. చిరుధాన్యాలు కూడా 1.32 శాతం పెరిగాయి. కానీ పండ్లు మాత్రం కాస్త శాంతించాయి. గత నెలలో వీటి ధర 4.62 శాతం చౌకవగా, కూరగాయలు -7.69 శాతం తగ్గుముఖం పట్టాయి. జనవరి నెలలోనూ వీటి ధరలు మరింత తగ్గాయి.

ఇంధనం, లైట్ విభాగం ధరల సూచీ 2.20 శాతం నుంచి 1.24 శాతానికి పరిమితమైంది. జనవరి నెల ద్రవ్యోల్బణ గణాంకాలను 2.05 శాతానికి బదులుగా 1.97 శాతానికి కుదించింది. ద్రవ్యోల్బణం 2.57 శాతానికి ఎగబాకగా, మరోవైపు పారిశ్రామిక వృద్ధి 1.7 శాతానికి దిగజారడంతో మరోసారి వడ్డీరేట్లను తగ్గించాల్సిన అవసరం ఏర్పడిందని ఆర్బీఎల్ బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త రజని ఠాకూర్ తెలిపారు. ఆర్థిక రంగం మరింత పరుగులు పెట్టాలంటే వచ్చే నెలలో జరుగనున్న ద్రవ్య పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను పావు శాతం కోత పెట్టాలని ఆయన సూచించారు. ద్రవ్యోల్బణం అంచనావేసిన స్థాయిలోనే నమోదైందని, పలు ఆహార పదార్థాలు భగ్గుమనడం వల్లనే గత నెలకుగాను ధరల సూచీ పెరుగడానికి ప్రధాన కారణమన్నారు. కోర్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం కొంత ఊరటనిచ్చే అంశమని, నిర్వహణ ఖర్చులు, ఇంధన ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కలిసొచ్చిందని ఆయన చెప్పారు.

# దారుణంగా వేధింపులు.. వారి అంతు చూస్తా!



సినీ పరిశ్రమలో లైంగిక వేధింపులను బట్టబయలు చేసే మీ టూ ఉద్యమం బాలీవుడ్‌ను అప్రమత్తం చేస్తున్నది. అన్యాయానికి గురైన హీరోయిన్లు అప్పుడప్పుడు తమ బాధలను వెలుగులోకి తెస్తున్నారు. తాజాగా దంగల్ ఫేం ఫాతీమా సనా షేక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను లైంగికంగా వేధించారని ఆమె పేర్కొన్నారు. తనపై జరిగిన వేధింపుల గురించి ఫాతీమా మాట్లాడుతూ.. నేను సెక్సువల్ వేధింపుల బాధితురాలినే. నన్ను కూడా దారుణంగా వేధించారు. పక్కలోకి వస్తే వేషాలు ఇస్తామన్నారు. నాకు ఎదురైన పరిస్థితులను జాగ్రత్తగా డీల్ చేస్తున్నాను. నాకు ఎదురైన సంఘటనలు చెప్పి నా వ్యక్తిత్వంపై మరక వేసుకొను అని ఫాతీమా సనా షేక్ అన్నారు. వారి భరతం పడుతాను నాపై వేధింపులకు పాల్పడిన వారి గురించి నేను బయటకు చెప్పను. వారి భరతం ఎలా పట్టాలో నాకు తెలుసు. నా సన్నిహితులతో చర్చిస్తున్నాను. వారి సహకారం తీసుకొంటున్నాను. ఆ నరకయాతన పడిన క్షణాలకు గుణపాఠం చెబుతాను అని ఫాతీమా పేర్కొన్నారు. మీ టూ తర్వాత బాలీవుడ్‌లో మార్పులు మీ టూ ఉద్యమం తర్వాత భారతీయ సినిమా పరిశ్రమలో పరిస్థితులు మారుతున్నాయి. చాలా మంది ప్రముఖుల్లో గుబులు రేకెత్తుతున్నది. కొందరి పేర్లు బయటకు రావడం, వారి ప్రతిష్ట మంటగలవడంతో ఇతరుల్లో భయం మొదలైంది. సినీ పరిశ్రమలో మహిళలను గౌరవించే సంప్రదాయంలో కొంత మెరుగుగా ఉంది. సాధారణ పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. ప్రముఖులపై మీ టూ దెబ్బ మీ టూ ఉద్యమంలో భాగంగా ప్రముఖ నటులు సాజిద్ ఖాన్, అలోక్ నాథ్, కైలాష్ ఖేర్, వికాస్ బెహల్, నానా పాటేకర్ లాంటి పేర్లు బయటకు రావడం సంచలనం రేపాయి. చాలా మంది హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్లు తమపై జరిగిన వేధింపులను బయటపెట్టిన సంగతి తెలిసిందే. నాకు ఆ బాధ లేదని స్పష్టీకరణ కాగా, దంగల్ తర్వాత ఫాతీమా థగ్స్ ఆఫ్ హిందూస్థాన్ చిత్రంలో నటించింది. భారీ అంచనాలతో వచ్చిన ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడటం కొంత బాధించింది. కాకపోతే ఆ చిత్రంలో నటించినందుకు ఎలాంటి బాధలేదు అని ఫాతీమా ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది.

# చిత్రభాను

# అలీ గురించి శ్రీరెడ్డి హాట్ కామెంట్..



కమెడియన్ అలీ వైసీపీలో చేరడంతో టీడీపీతో పాటు చాలా మంది షాకయ్యారు. జనసేన పార్టీ వారికైతే ఇంకా పెద్ద షాక్ అంటూ వ్యాఖ్యానించారు నటి శ్రీరెడ్డి. కొన్ని రోజుల ముందు ఏపీ సీఎం చంద్రబాబుతో సన్మానం చేయించుకోవడంతో ఆయన తెలుగు దేశం పార్టీలోకి వెళతారని అంతా అనుకున్నారని, ఎవరూ ఊహించని విధంగా వైసీపీ కండవా కప్పుకోవడం ఆశ్చర్యపరిచిందని శ్రీరెడ్డి తెలిపారు. కొన్ని సంవత్సరాల వెనక్కి వెళితే.. పవన్ కళ్యాణ్ ఈ రాజకీయాల్లోకి రాక ముందు ఆయన ఒక యాక్టర్. ఆయన చేసిన ప్రతి సినిమాలోనూ అలీ నటించడంతో పాటు, ఆయనకు ఎంతో సన్నిహితంగా ఉండే వ్యక్తిగా అలీ గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపు 15 ఏళ్లకుపైగా వారి మధ్య స్నేహం ఉంది. కానీ అలీ జనసేన పార్టీలో చేరకుండా వైసీపీలో చేరడంతో లోపల ఏదో జరుగుతుంది అనే అనుమానం అందరిలోనూ ఉందని శ్రీరెడ్డి వ్యాఖ్యానించారు.

ఈ మధ్య కాలంలో పవన్ కళ్యాణ్... అలీతో అంత ఇదిగా ఉండటం లేదు అనేది వాస్తవం. ఒకటి రెండు సంఘటనల్లో అలీ హర్ట్ అయ్యారు. స్నేహంలో వచ్చిన తేడాల వల్ల, రాజకీయాల్లోకి వస్తానని సుముఖత వ్యక్తం చేసినప్పటికీ పవన్ కళ్యాణ్ అంతగా ఇంట్రస్టు చూపకపోవడం కూడా... అలీ ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమని శ్రీరెడ్డి తెలిపారు. కావాలనే దూరం పెట్టారు పవన్ కళ్యాణ్ ముందు నుంచీ ఒక ధోరణి కనబరుస్తూ వస్తున్నారు. తన ఫ్యామిలీ నీడ రాజకీయం మీద పడకూడదు అని జాగ్రత తీసుకుంటున్నారు. ప్రజారాజ్యానికి సంబంధించి ఫెయిల్యూర్ దృష్టిలో పెట్టుకుని మెగా ఫ్యామిలీ తన పార్టీ వైపు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. స్నేహితులకు టిక్కెట్లు ఇచ్చుకుంటున్నారనే మాట కూడా రాకుండా అలీ లాంటి వారిని దూరం పెట్టారని శ్రీరెడ్డి తెలిపారు. అప్పుడే సీన్ అర్థమైంది అలీని నిర్లక్ష్యం చేయడం, అంతకు ముందు ఒకటి రెండు సందర్భాల్లో అభిప్రాయ భేదాల వల్ల జనసేనలోకి రావడానికి ఇష్టపడలేదు. ఒకసారి ట్రై చేసిన తర్వాత ఆయనకు సీన్ అర్థమైంది కాబట్టి పవన్ కళ్యాణ్ పార్టీ వైపు వెళ్లలేదని తెలిపారు. ఇండస్ట్రీలో ఎంతో మందికి హెల్ప్ చేశారు అలీ తన సొంత ప్రాంతంలో, రాజమండ్రిలో సేవా కార్యక్రమాలు గట్టిగానే చేశారు.



సినిమా ఇండస్ట్రీలో ఎవరిని అడిగినా అలీ మాటసాయం మాత్రమే కాదు, ఫైనాన్సియల్‌గా సపోర్ట్ చేస్తారు అని చెబుతారు. ఎవరు బాధలో ఉన్నా వెంటనే సహాయం చేసే గుణం ఉంది. లక్షల్లో హెల్ప్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. నాకు కూడా ఎంతో హెల్ప్ చేశారు అలీగారు నాకు కూడా చాలా హెల్ఫ్ చేశారు. కొన్ని ఛానల్స్‌లో యాంకర్‌గా పెట్టించారు. ఇతర దేశాల్లో ఈవెంట్స్ ఉన్నపుడు కూడా నన్ను రెఫర్ చేశారు. వాళ్ల నాన్నగారి పేరు మీద సంస్థ స్థాపించి కళాకారులకు, వికలాంగులకు, పేదవారికి సహాయం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన రాకముందు నుంచి కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయన గురించి నాకు పూర్తిగా తెలుసు కాబట్టే ఆయన గురించి ఈ మాటలు మాట్లాడటానికి అర్హురాలిగా ఫీలవుతున్నట్లు శ్రీరెడ్డి చెప్పుకొచ్చారు.

# సమంత, నాగచైతన్య మ్యాజిక్... రికార్డుస్థాయిలో 15 కోట్ల మజిలీ!

అక్కినేని నాగచైతన్య, సమంత జంటగా నటిస్తున్న మజిలీ చిత్రంపై భారీగా అంచనాలు పెరిగిపోతున్నాయి. అలాగే నిన్నుకోరి సినిమా తర్వాత శివ నిర్వాణ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం క్రేజీ టాక్‌ను సొంతం చేసుకొంటున్నది. చాలా రకాల పాజిటివ్ అంశాలతో రిలీజ్‌కు సిద్ధమవుతున్న మజిలీ చిత్రం రికార్డుస్థాయిలో ప్రి రిలీజ్ జరుపుకొన్నట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..ఏం మాయ చేశావే సినిమాతో ప్రారంభమైన వారి ప్రేమ, సినీ ప్రయాణం ఆరంభమైన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత వారిద్దరూ కలిసి నాలుగోసారి నటిస్తున్న చిత్రం మజిలీ. ఈ చిత్రంలో భార్య, భర్తలుగా కూడా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో చైతూ క్రికెటర్‌గా కనిపించడం గమనార్హం రూ.15 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ ఇలాంటి ప్రత్యేకతలు ఉన్న మజిలీ చిత్రం భారీగా రూ.15 కోట్ల మేర ప్రీ రిలీజ్ బిజినెస్ రాబట్టుకొన్నది అని ట్రేడ్ వర్గాలు చెప్పుకొంటున్నాయి. ప్రఖ్యాత టెలివిజన్ ఛానెల్ రూ.5 కోట్లు వెచ్చించి శాటిలైట్ హక్కులను సొంతం చేసుకొన్నట్టు సమాచారం. రికార్డు రేటుకు డిజిటల్ రైట్స్ ఇక డిజిటల్ హక్కులు కూడా రికార్డు స్థాయి ధరకు అమ్ముడుపోయినట్టు తెలుస్తున్నది. అమెజాన్ ప్రైమ్ వీడియో రూ.3.5 కోట్లు చెల్లించి ఈ హక్కులను సొంతం చేసుకొన్నట్టు తెలుస్తున్నది. ఇక డబ్బింగ్ రైట్స్‌తో మరో రూ.4 కోట్లను మజిలీ నిర్మాతలు ఖాతాలో వేసుకొన్నారట. పాజిటివ్ టాక్‌తో మజిలీ రంగస్థలం నుంచి సమంత వరుస సక్సెస్‌లతో దూసుకెళు _న్నది. యూటర్న్ కూడా మంచి లాభాలను రాబట్టింది. ఇక శైలజారెడ్డి అల్లుడుతో నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లను రాబట్టాడు. దాంతో ఈ జంట బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్ చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## తటస్థుల చేరికతో

# వైకాపా మరింత బలోపేతం



రైల్వే న్యూకోలనీః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై పార్టీ సిద్ధాంతాలకు లోబడి కొత్తవారి చేరికలతో పార్టీ కళకళలాడుతోంది. విశాఖ దక్షిణ నియోజకవర్గం 31వ వార్డులో సుదీర్ఘ కాలంపాటు తెలుగుదేశం పార్టీకి సేవలందించిన సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కట్టమూరి ప్రసాద్ తన అనుచర వర్గంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం స్థానిక రైల్వే న్యూకోలనీలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ పర్యవేక్షకుడు కొయ్య ప్రసాదరెడ్డి, సమన్వయకర్త డా. పైడి వెంకట రమణ మూర్తి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక ఆటో డ్రైవర్లుతో పాటు సుమారు 200 మంది పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ పర్యవేక్షకుడు కొయ్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ జననేత జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాజన్న రాజ్య స్థాపనకు ఏర్పాటు చేసిన నవరత్నాల సంక్షేమ పథకాలపై ఆకర్షితులైన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమని ఆయన అన్నారు. దక్షిణ నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న విద్యావేత్త, సంఘ సేవకుడైన డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి సుమారు మూడు దశాబ్దాలుగా వైద్య వృత్తిలో వుంటూ బడుగు, బలహీన వర్గాల వారికి ఉచితంగా సేవలందిస్తున్నారని, ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు తనవంతు ఆర్థిక సహాయాన్నందిస్తూ చేయూతనిస్తున్నారని, ఇటువంటి మహోన్నత వ్యక్తిత్వం గల యువ నాయకుడిని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి జగన్న గెలుపునకు కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ప్రత్యర్థి నాయకుడు అధికార పార్టీలో ప్రజా సమస్యలను గాలికి వదిలి, స్వప్రయోజనాల కోసమే ప్రాకులాడడం విడ్డూరమన్నారు. ప్రజా శ్రేయస్సును మరవడం విచారకరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్న నేను నా సామాజిక సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఈ మార్గాన్ని ఎంచు కున్నానని, ముఖ్యంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో రాజన్న స్వర్ణయుగాన్ని రాష్ట్రంలో ఏ ఒక్కరూ మరిచిపోలేరని, అటు వంటి స్వర్ణయుగం రావాలంటే జగనన్నతోనే సాధ్యమని ఆయన అన్నారు. రాజన్న రాజ్యస్థాపనకు మనమంతా సమన్వయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను దక్షిణ నియోజకవర్గంలోని ప్రజలకు కూతవేటు దూరంలో అందుబాటులో ఉంటున్నానని దక్షిణ నియోజక వర్గంలో ఉన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, మీ అందరి దీవెనలతో ప్రతీ ఒక్క సమస్యను నా సొంత సమస్యవలె భావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు అధ్యక్షుడు జుబేర్, జాన్ వెస్లే, షరీఫ్, సనపల రవీంద్ర భరత్, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, విద్యార్థి సంఘం నాయకులు సూర్య, వెంకటేష్, బ్రహ్మాజీ, మౌలానా, అక్బర్, వెంకట లక్ష్మి, రమణమ్మ, మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### 20 సంవత్సరాలు పార్టీకి సేవ చేశా.. గుర్తింపు లేదు..

**వైకాపాలో చేరిన టీడీపీ సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కట్టమూరి ప్రసాద్**



తెలుగుదేశం పార్టీకి గత 20 సంవత్సరాలుగా తన శక్తివంచన లేకుండా సేవ చేశానని, అయినా పార్టీలో తగిన గుర్తింపు లేదు.. సరికదా సీనియర్లమన్న కనీస గౌరవాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి ఏనాడూ ఇవ్వ లేదని వైకాపాలో చేరిన టీడీపీ సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కట్టమూరి ప్రసాద్ తన ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ నియోజకవర్గ రాజకీయాలలో ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నామని వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్తగా డాక్టర్ రమణ మూర్తి బాధ్యతలు స్వీకరించిన తరువాత నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధితో పాటు స్థానికులకు గుర్తింపు, గౌరవాన్ని కల్పిస్తున్నారని గ్రహించానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రానికి యువ నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వం ఎంతైనా అవసరమని, ఆయన ఆశయాల కొరకు ఈ నియోజకవర్గంలో పని చేస్తున్న డాక్టర్ రమణ మూర్తిని బలపరిచేందుకు తనవంతు సహాయ సహకారాలందించేందుకు ఈ పార్టీలో చేరానని కట్టమూరి ప్రసాద్ తెలియజేశారు.

## ఉత్తర టీడీపీ అభ్యర్థిగా గంకలను ప్రకటించాలి

- వారి గెలుపునకు కృషిచేస్తాం
- ఉత్తర నియోజకవర్గ యాదవ సంఘ సభ్యులు



కంచరపాలెంః విశాఖ ఉత్తర నియోజకవర్గానికి టీడీపీ అభ్యర్థిగా ప్రకటించినట్లయితే వారి గెలుపునకు తామంతా కృషిచేసి గెలిపించు కుంటామని యాదవ సంఘం సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా వెల్లడించారు. బుధవారం యాదవ సంఘం సమావేశం జరిగినది .ఈ సమావేశంలో యాదవ సంఘం సభ్యులు మాట్లా డుతూ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులైన నారా చంద్రబాబు నాయుడుకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసిన విషయాలు ఏమంటే..

2009వ సంవత్సరం ముందు విశాఖ -2 నియోజకవర్గం అప్పటి సమైఖ్యాంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద 2వ నియోజకవర్గం. 1982వ సం..లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ "అన్న" నందమూరి తారకరామారావు బి.సి. వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలనే తపనతో విశాఖ-2 నియోజక వర్గంలో అత్యధిక శాతంగా ఉన్న యాదవులను గుర్తుంచి అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీ..శే.. ఈశ్వరపు వాసుదేవరావును తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు .అనంతరం అయన అత్యధిక మెజారిటీతో గెలిచారు .

1985 సం. రాజన రమణిని అభ్యర్థిగా ప్రకటించారు. ఆవిడా గెలిచారు .1989 సం.లో యాదవులకు కాకుండా కీ..శే.. కొవ్వూరు గంగిరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. అయన ఓటమి పాలయ్యారు .1994 సంవత్సరంలో పళ్ళ సింహాచలంను అభ్యర్థిగా ప్రకటించగా అత్యధిక మెజారిటీతో గెలిచారు .1999 సంవత్సరంలో పిన్నింటి వరలక్ష్మిని అభ్యర్థిగా ప్రకటించగా ఆమె కూడా అత్యధిక మెజారిటీతో గెలిచారు .2004లో పళ్ళ సింహాచలంను అభ్యర్థిగా ప్రకటించగా ఆయన అప్పుడు ప్రభుత్వంపై వ్యతిరేకత వలన ఓడిపోయారు .2009 సం.లో నియోజకవర్గాలు పునర్విభజన జరగటం వలన మా నియోజకవర్గం ఉత్తర నియో జకవర్గంగా ఏర్పడింది .2009లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి బరణికాన జయకుమారికి ఇచ్చారు. ఆమె ఓడిపోయారు . 2014 సంవత్సరం ఎన్నికలలో విశాఖ ఉత్తర నియోజకవర్గం బీజేపీ మిత్ర పక్షాలలో భాగంగా బీజేపీ అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్ రాజుని ప్రకటించారు. ఆయన గెలుపు కోసం యాదవులందరు కలసి కట్టుగా పనిచేసి ఆయనను గెలిపించడం జరిగింది .2019 సంవత్సరం ఈ ఎన్నికలలో విశాఖ ఉత్తర నియోజకవర్గం అత్యధికంగా 42,000 యాదవ ఓటర్లు కలిగిన యాదవ కులస్థులందరు ఒకే మాటగా ఉండి నీతి, నిజాయితీ పరుడు ,నిస్వార్ధపరుడు ,ఆర్థికంగా పరిపుష్టి ఉన్నవాడు ,యువ నాయకుడు విశాఖ జిల్లా యాదవ యువజన సంక్షేమ ప్రధాన కార్యదర్శి ,37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు యాదవ్‌ను విశాఖ ఉత్తర నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా మీరు సీట్ ఇచ్చిన యెడల ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం అని తెలియజేసారు.

## శ్రీకాంత్‌కు గీతం పి.హెచ్.డి.అవార్డు



సాగర్‌నగర్ః ఐటి రంగంలో మానవ వనరుల జీవన ప్రమాణాలపై జరిపిన పరిశోధనలకు గాను యర్రమిల్లి శ్రీకాంత్‌కు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పి.హెచ్.డి. అవార్డును ప్రకటించింది.ఐటి రంగంలో ఉద్యోగుల సంతృప్తి స్థాయిని, జీవన ప్రమాణాలను పెంచడానికి డాక్టర్ వై.శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. తన పరిశోధన అంశాల ఆధారంగా పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో పత్రాలను వెలువరించారు. మేనేజ్‌మెంట్ సైన్స్ లో డాక్టర్ ఎస్.సుమన్‌బాబు పర్యవేక్షణలో ఈ పరిశోధనలు చేశారు.

## ఒక్క అవకాశమివ్వండి

**పోలింగ్ తేదీపై సుప్రీంలో కేసు వేస్తా .. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్**



విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్ని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తప్పుపట్టారు. దీనిపై సుప్రీంకోర్టులో కేసు వేస్తానన్నారు.

చిన్న రాష్ట్రమైన కర్ణాటకలో రెండు దశల్లో ఎందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క అవకాశం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌ను అమెరికాను చేస్తానని చెప్పారు. మోదీ, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని తెలిపారు. అందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడించారు. మార్చి 20లోపు మొదటి లిస్ట్ ప్రకటిస్తామని పేర్కొన్నారు. మొత్తం 175 స్థానాల్లోనూ ప్రజాశాంతి పార్టీ పోటీ చేయబోతుందని స్పష్టంచేశారు.

## ప్రత్యర్థి ఎవరైనా గెలుపు నాదే

**వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్**



మధురవాడః మహా విశాఖ నాలుగో వార్డులో వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగో వార్డులో బుధవారం ఉదయం విస్త ృత ప్రచార పర్యటన చేశారు. ఈ సందర్భంగా ముందుగా మరికవలస గ్రామ ప్రాంతానికి చేరుకొని ముచ్చి రామారావు, ఆధ్వర్యంలో వైసిపి ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన ఇంతవరకు భీమిలి నియోజకవర్గంలో అధికార పార్టీ మంత్రిగా చలామణి అయిన గంటా మారికవలస ప్రాంతానికి చేసిందేమి లేదని తెలిపారు. ఈసారి వైసీపీ తరపున భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నేను తప్పకుండా మీకు అందుబాటులోనే ఉంటూ మీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బక్కన్నపాలెం మాజీ సర్పంచ్ స్వర్గీయ పోతిన వెంకటరమణ బాబు స్వగృహం వద్దకు చేరుకొని అయన కుమారులు పోతిన విజయ వినాయక్, పోతిన సూర్య, పోతిన సింహమూర్తి ఆధ్వర్యంలో ఎప్పటి నుండో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న దాదాపుగా 50 మంది తమ అనుచరులతో ముత్తంశెట్టి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ పోతిన వెంకటరమణ బాబు, వారి కుటుంబ సభ్యులు మాకు చాలా సన్నిహితంగా ఉండేవారని ఈనాడు వారందరూ నా యొక్క గెలుపునకు కృషి చేసేందుకు మా పార్టీలోకి చేరడం చాలా ఆనందంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్ల నర్సింగరావు, ఈశ్వర్ రావు, వెంకటి, తమ్మి నాయుడు, ఆనంద్, ఆదినారాయణ పాల్గొన్నారు. అలాగే మధురవాడ కూడలి వద్ద ఉన్న ఐదవ వార్డ్ మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు నివాసం వద్ద ఆయన అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా అవంతి శ్రీనివాస రావు ఆయన సతీమణితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గతంలో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసిన నేను భీమిలి నియోజకవర్గానికి ఐటీ కంపెనీలను, పూర్తిస్థాయిలో రోడ్లను, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ అని ఏర్పాటు చేశానని తెలిపారు. కానీ ఐదేళ్లపాటు విద్యాశాఖ మంత్రిగా ఉంటూ కనీసం భీమిలీ నియోజకవర్గానికి ఒక ఇంజనీరింగ్ కాలేజ్‌ని ఏర్పాటు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కనుక మీకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, మీకు అందుబాటులో ఉండి ఎల్లప్పుడూ మీ అభివ ృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కొయ్య ప్రసాద్రెడ్డి, సతీష్ వర్మ, 4 , 5 వార్డుల వైకాపా అధ్యక్షులు బొట్ట అప్పలరాజు పోతిన శ్రీనివాసరావు, గాదె రోసి రెడ్డి, పోతిన ఎల్లాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### అంగారకుడిపై తొలిసారిగా కాలు మోపేది మహిళే

వాషింగ్టన్: అంగారకుడిపై కాలు మోపే తొలి వ్యక్తి మహిళే కావొచ్చని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అడ్మినిస్ట్రేటర్ జిమ్ బ్రిడెన్‌స్టిన్ తెలిపారు. అయితే ఆ మహిళ ఎవరన్నది మాత్రం జిమ్ వెల్లడించలేదు. తమ భవిష్యత్ ప్రణాళికల్లో మహిళలు ముందువరుసలో ఉన్నారని ఆయన తెలిపారు. జిమ్ బ్రిడెన్‌స్టిన్ ఇటీవల సైన్స్ అండ్ టెక్నాలజీపై జరిగిన ఓ రేడియో టాక్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. చంద్రుడిపై ఓ మహిళ తొలిసారిగా కాలుమోపే అవకాశాముందా అని ప్రశ్నించగా..

తప్పకుండా. నిజానికి ఈ సారి చంద్రుడిపై కాలుమోపేది మహిళే.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com